Reg No. M. 3152.

జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 5 | సంచిక 25. | నెల్లూరు - **1-3-35** - శుక్రవారము. | సం॥చందా **4-0-0.**

కలకత్తా

కాళీ ఫిలింకంపెనీవారిచే

ఆర్. సి. ఏ. ఫొటోఫోన్ యంత్రము మీద

తయారుకాబడిన

భక్తిరసప్రధానమగు అపూర్వ తెలుగు టాకీ

శ్రీకృష్ణ తులాభారం

ఆంధ్ర తమిళ రంగములయందు తన మృదు మధుర గాన, అత్యద్భుత నటనా కౌశల్యములచే నిరుపమాన ప్రఖ్యాతిగాంచిన అసమాన నటసమ్మేళనముతోడను, నేత్రానందకరములగు అపూర్వ దృశ్యములతోడను, కన్నులుమిరుమిట్లుగొలుపు సెటింగులు దుస్తులతోడను, తయారుకాబడినది. గ్రామఫోనురికార్డులందు తనగానమాధుర్యముచే ఆంధ్రప్రజాదరణమును చూరగొనినపాటలన్నియు యిందుపాడబడి, ఆంధ్రనటకులకౌతేయు అపూర్వకీర్తి బడయజేసిన,

రంగమార్తాండ కపిలవాయి రామనాథశాస్త్రిగారు (నారద)

కృష్ణ:—	యస్. జయసింగుగారు	[మైలవరంకంపెనీ]	సత్య:—	మిస్. బుష్యేంద్రమణి	[బెజవాడ]
అకూర:—	యస్. పి. లక్ష్మణస్వామిగారు	[కాకివాడ]	రుక్మిణి:—	,, డి. సభారంజని	[గుంటూరు]
వసంతక:—	ఆంధ్రచార్లి చాప్లిన్. జి. జోగినాథంగారు	[కాకినాడ]	రాధ:—	,, ప్రేమలత	
వసుదేవ:—	ఆర్. వెంకట్రామయ్యగారు	[కాకినాడ]	నళిని:—	,, లక్ష్మీరాజ్యం	[బెజవాడ]
ఇంద్ర:—	డి. ఎస్. ఎన్. శాస్త్రిగారు	[చికాకోలు]	మిత్రవింద:—	,, డి. కాంచనమాల	[తెనాలి]
సాత్యకి:—	టి. యస్. సోమయాజులుగారు బి. కాం.				
బలరాం:—	టి. హనుమంతరావు గారు	[బెజవాడ]	సచీదేవి:—	,, పి. సీతారాం.	

టాపికల్ సీనులు:- { అర్ధోదయం 10 లక్షలజనం—కాళీఘట్టం దక్షిణేశ్వరదేవాలయం— రామకృష్ణపరమహంసతులాభారమట్ - బెనారస్ సిటి—కాశీదేవాలయం— కలకత్తా—హుగ్లీనది, గంగానది.

ఫిలిం కావలసినవారు ప్రొప్రయిటర్లు గుప్త అండ్ కంపెనీకి వ్రాయవలెను. ఏ. ఎస్. ఆర్. ఏ. గుప్త, మేనేజింగు డైరెక్టరు, 8 రంబుదాసు వీధి, జి. టి. మద్రాసు.

(మార్చి నెలలో నెల్లూరు, తెనాలి, బెజవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం మొదలగు పట్టణములలో ప్రదర్శింపబడును) }{ డైరెక్టరు:-ముఖర్జి, రాజారావుగార్లు.

బొబ్బిలి ఎస్టేటు

సెటిల్‌మెంటు ఆఫీసరు అక్రమచర్య.

ఆడవరం రైతుల 12 ఏండ్ల కృషివ్యర్థమగుట.

సెటిల్‌మెంటు ఒకవిధము — పట్టాలు మరొక విధము.

బొబ్బిలి సంస్థానంలో కవిటి తాలూకా కలదు. దీనియందు 25 గ్రామములు వాగావళీ కాలువ వలన పండింపబడుచున్నవి. వీనిలో ఆడవరం అను ఒక గ్రామము కలదని పాఠకుల కిదివరకే తెలియును. ఈగ్రామం రైతులు గత పన్నెండు సంవత్సరములనుండి విశ్వప్రయత్నము లు చేయగా తే 10-10-34 దిని గంజాం విశాఖపట్నం జిల్లాల స్పెషల్ రివిన్యూ ఆఫీసరువారగు యమ్. సోమరాజు శెట్టిగారు యీ దిగువ విధమున పన్నులు నిర్ణయించిరి.

	ఎ.	సె.	ఎ 1-కి రేటు.
1-వతరం పల్లం	210	0	రు 26-0-0
2-వ తరం పల్లం	60	0	రు 17-8-0
3-వ తరం పల్లం	30	0	రు 13-2-0
4-వ తరం పల్లం	20	0	రు 8-12-0
వర్షాధారం	1	25	రు 4-8-0
మెట్ట 4-వ తరం	4	46	రు 2-8-0
,, 5-వ తరం	4	18	రు 1-8-0

గ్రామ మొత్తం 330 0 కిస్తు రు 7104-5-0

పైసంగతి తే 19-10-34 దీ జమీన్ రైతులో ప్రచురించబడెను. తరువాత రైతులు జడ్జిమెంటు కోరగా నెలరోజులు పోయినతరువాత జడ్జిమెంటు యివ్వబడెను. తరువాత యమ్. సోమరాజు శెట్టిగారు సెలవుపెట్టడం, వారి స్థాన యమ్. ఆర్. బంగారుగారు స్పెషల్ రివిన్యూ ఆఫీసరుగా రావడం, వారు మొట్టమొదట పట్టాలు యిస్తామని వాయిదా వేయడం, వాయిదా ఆపి 9-1-35 దిని ఆడవరం దయచేసి భూములు పంటలు తనిఖీచేయడం మొదలగు విషయములు 18-1-35 తేది జమీన్ రైతు పత్రికలో ప్రచురింపబడినది. తరువాతను తే 15-2-35 దీని పట్టాలు రివిన్యూ ఆఫీసరువారు తాశీల్దారులచే ఆడవరం పంపించి రైతులకు దయచేసినారు. ఈ పట్టాలలో మ. రా. రా. శ్రీ, యమ్. సోమరాజు శెట్టిగారు తీర్పుచెప్పినరేట్లు కాక యీదిగువ విధముగా రేట్లు వేయబడియున్నవి.

	ఎ.	సె.	ఎ 1-కి రేటు
1-వ తరం పల్లం	210	0	రు 30-0-0
2-వ తరం పల్లం	60	0	రు 25-0-0
3-వ తరం పల్లం	30	0	రు 20-0-0
4-వ తరం పల్లం	20	0	రు 14-1-0
వర్షాధారం	1	25	రు 4-8-0
మెట్ట 4-వ తరం	4	46	రు 2-8-0
,, 5-వ తరం	4	18	రు 1-8-0

ఈ మార్పునకు కారణం ఏమిటో రైతులకు తెలియదు. అసలు మొదట యమ్. సోమరాజు శెట్టిగారు పన్నుల నిర్ణయించినప్పుడు ఏ పద్ధతిమీదను నిర్ణయించిరో జడ్జిమెంటులో లేదు. రైతులకు యీఆరిక దుస్థితి కాలములో కొంత రిలీఫ్ యిచ్చితిమని రేట్లుపెంచి, గ్రామ మొత్తముకు సుమారు రు 1660-0-0 తగ్గించిరి గాని కొత్త ఆఫీసరువారు అది పూర్తిచేసి పూరా కిస్తునిర్ణయించిరి.

ఎస్టేటుల్యాండు ఆక్టు 168 వ సెక్షను ప్రకారము పన్నులు నిర్ణయించు ఆఫీసరువారు ఒకసారి విచారణచేసి పన్నునిర్ణయించిన తరువాత 169 వ సెక్షను ప్రకారం పట్టాలు జారీచేయుటకు బదులుగా తిరిగీ పన్నులనుమార్చి జారీచేయడం ఏకారణం చేతనో తెలియదు.

ఇప్పటికే అన్నమోరామచంద్రాపురం అని మొరపెట్టు రైతులు యీకొత్త పన్నులు వినినతోడనే భయభ్రాంతులై కళ్ళుకట్టిపోయిరి. గతసంవత్సరముమండి యచ్చియివ్వని రెండవకాల రిమిషనుతో నైనను రైతులు పూర్తిగా కిస్తు చెల్లించలేకుండాయున్నారు. ఈ 25 గ్రామములలో వాలుపైదు గ్రామములయందు రైతులు భూములు సాగుచేయలేక కోరకయిచ్చినారు. కొందరిని సంస్థానంవారు బకాయీల విషయమై భూముల వేలములు వేయించి తొలగించుచున్నారు. షుమారు 15 వదరపు మైళ్ళవిస్తీర్ణములో లున్న 22 వేల కార్మిక కర్షకులు వ్యవసాయమునే ఆధారము చేసుకొని యిట్టిపరిస్థితులలో ఎట్లు జీవించుచున్నారో చదువరులే గ్రహించగలరు. ఈగ్రామములలో మంచిపశువులుగాని, బండ్లుగానిలేవు. ప్రజలకు విసుగు విరామములేని వ్యాయామము. రోజునకు మనిషి పగటున 18 గంటలు పనిచేసినప్పటికి కూటికి, గుడ్డకు కరువు. అప్పులు బాధ చెప్పతరముగాదు. సంస్థానంపన్నులు 1908 కి పూర్వము తరువాతను గూడా చాలావరకు హెచ్చింపబడినవి. కనుక ప్రతిగ్రామము లోను కిస్తులు బకాయీలు పడిపోతూయున్నవి. సంస్థానఉద్యోగస్థుల కఠినవర్తనలు చర్యలకు అంతులేదు. చూచుటకు ఒక మనుష్యుడైన ఆరోగ్యవంతుడు లేడు.

పూర్వము సంస్థానమువారికి రైతులయందు దయయు, రైతులకు సంస్థానంయందు అభిమానము, వినయము, ఉండెడిది. ఇప్పుడో ల్యాండు ఆక్టు వచ్చినది. రైతునకు యే దైవకష్టము వచ్చిన యిది మాపనిగాదు అని సంస్థానము, మనము ఆక్టుప్రకారము గవర్నమెంటు వద్దర చెప్పుకొందమని రైతులు కొండకు పిలక కట్టుకొని చెడిపోతున్నారు. కిస్తులవల్లను, కోర్టు కర్చులవల్లను రైతు విశేషముగ పీడింపబడడమే యీల్యాండు ఆక్టుయొక్క సదుపాయము. ఆహారఉత్పత్తి చేయురయితునకు తగిన సదుపాయములు లేనియెడల తప్పక దేశమునకు హానిసంభవించునని నా నమ్మకము. సంస్థానంవారు, ఉపేక్ష చేస్తున్నారు సరే గాని, ప్రభుత్వము వారు ప్రజాప్రతినిధులైనను కవిటి తాలూకా లాంటితాలూకాజమీను రైతులకు తగిన సదుపాయము వెంటనేచేసి తమవిధులను నెరవేర్పదరని నమ్ముచున్నాము.

ఇట్లు,
కవిటితాలూకా పల్లపు రైతులు.

వింజమూరు

వింజమూరు ఫిర్కాయందు రయితుల కష్టములు చాల దుర్భరముగా యున్నవి. ఈ ఫిర్కాయందేగాక చుట్టు ప్రక్కలగల ఉదయగిరి తాలూకా వాసులగు రయితు సోదరులు పొందుచున్న కష్టముల నివారణోపాయ మరయుటకు గాను మార్చి నెలలో వింజమూరు గ్రామము నందొక రయితు మహాజనసభ జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

—ఒక విలేకరి

తిరుచునాపల్లి వ్యవసాయక సభ.

రామదాసుపంతులుగారి అభిప్రాయము.

[బి. వి. వరదాచార్యులుగారు]

జనవరి నెల 27వ తేదీన తిరుచునాపల్లి జిల్లా వ్యవసాయిక సభ సమావేశమాయెను. మదరాసు రాష్ట్రీయ కోఆపరేటివు బ్యాంకు అధ్యక్షులగు శ్రీయుతులు వేమవరపు రామదాసుపంతులు అగ్రాసనాధిపత్యము వహించిరి. వ్యవసాయము కిస్తు వసూళ్లవిషయమును గురించి వీరు ముచ్చటించిరి. ఈమధ్య వీరు విదేశాలకువెళ్లి అచ్చటి ముఖ్యస్థలములను ఆదేశ పరిస్థితులను జూచివచ్చిరి. వ్యవసాయికుల సంఖ్య మనదేశములో విదేశాలకన్న ఎక్కువఅయినను, వీరు విద్యావిహీనులును. దరిద్రులయినందున భూమినుండి తగినంతఫలితము తీయలేకుండ నున్నారు. ఒక యకరభూమిలో సగటున సుమారు మన దేశములో నుత్పత్తియగు బియ్యము 1350 పౌనులు మాత్రమే. ఇటలీలో అదే యకరాలో 4600 పౌనుల బియ్యము ఉత్పత్తియగుచున్నది. జపానులో 2800 పౌనులు, ఈజిప్టులో 2350 పౌనులు, అమెరికాలో 2100 పౌనులని జాతీయ సమితివారు లెక్కవేసి ప్రకటించియున్నారు. అట్లే గోదుమలు యకరాకు మనదేశములో 650 పౌనులకన్న ఎక్కువరాదు. బ్రిటనులో 1800 పౌనులు, జర్మనీలో 1750 పౌనులు, ఈజిప్టులో 1700 పౌనులు, జపానులో 1500 పౌనులని పై సమితివారే విచారించి లెక్క తేల్చినారు. కాబట్టి యితర దేశములకంటె వ్యవసాయము మన దేశములో కాలక్రమేణ క్షీణించుచున్నదని రామదాసు పంతులుగారు తలచుచున్నారు. రైతులు దరిద్రులయి భూమినుండి సంపూర్ణ ఫలితము రాబట్టుకొనజాలక యున్నారు. సంపూర్ణ ఫలితమురాక దరిద్రులును అగుచున్నారు. నానాటికి వీరి ఋణములు హెచ్చుచున్నవి. గ్రామములలో వ్యవసాయమునకన్న వేరే వ్యాయామము లేనందునను గ్రామ పరిశ్రమ లెప్పుడో నశించినందునను పలుమారు జరుగబడు పంపకములద్వారా భూమిచీలికలగుటచేతను, నిండా అతృప్తికరమగు కిస్తు వసూలు విధానము పాలకులచే నవలంబింపబడుటచేతను, రైతుల దుస్థితి దుర్భరమయి యున్నది. కృష్ణా గోదావరి జిల్లాల రిసెటిల్మెంటుకై మదరాసు ప్రభుత్వమువారి వలన నియమింపబడిన కమిటీవారు పైయభిప్రాయములనే తెలియపరచిరి. కిస్తులు చెల్లించినపిమ్మట కృషీవలునికి సంసారము జరుపుకొను నిమిత్తమేమియు మిగులదని తమ యభిప్రాయమును వెల్లడించిరి. ఈ ప్రభుత్వము గమనింపక రీసెటిల్మెంటు జరిగినప్పుడంతయు కిస్తులు జాస్తి చేయబడుచునే యున్నవి. కాబట్టి ప్రస్తుతపు భూమికిస్తు వసూలు విధానమే సంపూర్ణ పరిణామము చెందవలెనని రామదాసు పంతులుగారి యభిప్రాయము. జమీందారీరైతులకు సర్కారు గ్రామ రైతు లనుభవించు నీటివసతులులేవు. వారు చెల్లించుపన్నులు జాస్తిగా నున్నవి. అన్ని విధముల వారి దుస్థితి విచారకరముగ నున్నది.

ఈ దుస్థితి నివారకమగు మార్గముల కొన్నిటిని పంతులుగారు సూచించిరి. మెట్ట గ్రామములలో సర్కారువారే అన్నిటచ్చట కొద్దిపాటి చెరువులును, వీలైనచోట్ల బావులును త్రవ్వించవలెను. ఇంకా భూమి చీలికలు కాకుండనుండు మార్గము లాలోచింపబడవలెను. ఈ రాష్ట్రములో పట్టాలసంఖ్య సలుబది అయిదు లక్షలు. ఇందులో ముప్పది అయిదు లక్షల సంఖ్యగల పట్టాదార్లు పది రూపాయలకంటె తక్కువ కిస్తు కట్టువారు. మనిషి ఒకటింటికి 3½ ఎకరా వచ్చుచున్నది. అందులో నొక యకరా మాత్రము మాగాణి మిగత 2½ యకరా మెట్ట. మనరాష్ట్రములో నూటికి 66 మంది వ్యవసాయములో నాలికి పనులు చేయువారు. వీరిలో చాలమందికి గిట్టుబాటి సగము కడుపుకైననురాదు. వీరిస్థితిని చక్కబరచవలెనన్న సర్కారువారు తగు వసతు లేర్పరచవలెను. రాయల్ కమిషనువారు కాయకష్టము చేయువారి జీతములను వారి బాకీలకుగాను జప్తి చేయబడకూడదని ప్రభుత్వమువారికి నివేదించియున్నారు. అట్టి సౌకర్యము కొద్దిపాటి రైతులకు గూడ కలుగజేయుట అవసరమని పంతులవారి యభిప్రాయము. మొత్తముమీద నిదివరలో జరుగుచుండిన గ్రామ పరిశ్రమలను పునరుద్ధరించినగాని రైతులు బాగుపడరని సహేతుకముగా తెలిపిరి.

కలరా

భీతినొందకుడు! భీతినొందకుడు!!

మాయొక్క "విషూచీ విధ్వంసినీ, కర్పూర సారము" అను నీ రెండు ఔషధములను కలరా తగిలిన వెంటనే వాడినచో ఒకటి రెండు మోతాదులతోనే వాంతి భేదులను నిలిపి ప్రాణాపాయమునుండి కాపాడును.

ప్రాణరక్షణకై ప్రతి యింటియందొక సెట్టు నుంచుడు.

నేత్ర రోగములకై మీరు భయపడనేల?

విశ్వనాథం సుబ్బరామ వైద్యగారిచే కంటి కలకలు, పొరలు, చుక్కలు, దురదలు, దుర్మాంసములు, రేచీకటి, మొదలగు కంటి వ్యాధులను, అంజన, తర్పన, ఆశ్చోతన, లేపన, నస్య, శిరోవస్తి, షాళినాది, చికిత్సా విధానములచే త్వరగా కుదుర్చుకొనుడు.

ప్రతి ఉదయము 8 గంటలకు బ్రాంచి వైద్యశాలవద్ద వైద్యగారి సలహా పొందుడు.

విశ్వనాథం సుబ్బరామయ్యగారి నిరీక్షణక్రింద శాస్త్రీయముగా తయారైన ఆయుర్వేద ఔషధములు సరసమైన వెలలకు మావద్ద లభించును.

వంటి ఔషధములు	అంజనములు
కజ్జలి ఔషధములు	లేహ్యములు
ఆసవారిష్టములు	భస్మములు
క్వాథచూర్ణములు	తైలములు

విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల

హెడ్డాఫీసు కోవూరు — బ్రాంచి ట్రంకురోడ్డు, నెల్లూరు.

రెడ్డి వ్యసననివారిణి.

1/4 ఔన్సు రెట్టింపు జలముచేర్చి సేవించిన ఉబ్బస దగ్గును తక్షణమే హరించి ప్రాణమునకు సుఖమును, మనస్సునకు ఆనందమును, దేహమునకు ఆరోగ్యమును కలిగించును.

1/2 పౌను రు 2-4-0

1/4 పౌను రు 1-4-0

జి. యెరుకల రెడ్డి ప్రొప్రైటరు.

శ్రీ. చె. అ. రెడ్డి ఫార్మస్యూటికల్ వర్క్సు, ప్రొద్దుటూరు.

ఈనాటి కవిత్వము.

[పోలవరపు రామబ్రహ్మంగారు]

అభినవాంధ్ర సాహిత్య ప్రవాహము నిండుగ పరిశీలించి తీవ్రదృష్టితో విమర్శించినచో, గద్యస్థానమెట్టిదో, నవకవుల యూహన్యమెట్టిదో, యీనాటి వచారములో కానుకొని యున్న కవితాప్రకంఠ మన్నదైతే, మానసిక జీవనము జేవంకజేస్తుకొని పోవుచున్నదో దుర్మాహ్యముగ నున్నది. ఆధునికాంధ్ర సరస్వతి నవ్యకళలతో, నవ్యతో ముఖమైన సౌందర్యముతో విలసిల్లుచున్నదని, నవకవులు, ఆంధ్రవాణి మకుటమున తెలతేని యాభరణముల సమర్పింపుచున్నారని వారిలోవారే మురియుచున్నారు, గర్వింపుచున్నారు. మాకవిత్వమునకే యగ్రస్థాన మీయవలసినదని సభలు, పరిషత్తులు, జరుపుకొనుచున్నారు. వారిలోవారే బిరుదము లిచ్చుచున్నారు.

ఈనాడు సామరతింపరలై అనుటకన్న చిత్తశాస్త్ర సంపత్యల్పమై వెలువడు నవీనగ్రంథ సముదాయము సుస్థిర సాహిత్యమా? లేక తాత్కాలిక ఉత్సాహోద్రేకము కలైన్యసాహిత్యమా? గత ఇరువది, ఇరువదియైదు సంవత్సరములలో మన సాహిత్యమున నీ నవకవులు తెచ్చిపెట్టుకొట్టు నవీన—భావ—కవిత్వము—గద్య పద్యాత్మక సారప్వతము ఉవిళ్ళురుంపుకలె మన రైత్యైస్థమల నాక్రమించి విసువుపుట్టింపుచున్నవి. అకస్మాత్తుగ గ్రంథనామములు, కర్తలనామములు, పాత్రలనామములు, యెన్ని విధముల మార్చుకొని ప్రవ్యాకస్మణకై యీనాటి మూడవతరగతి కవులు ప్రయత్నింపుచున్నను యీరైత్యసాహిత్యమున జీవకళ శూన్యముగనున్న దనవచ్చును. ఊరును పేరును లేక—ఇరువది నాలుగు గంటల యాయుస్సు ప్రమాణముగలేని పత్రికలు, పుస్తకములు, గ్రంథకోశలు, వారి శ్రీమగానము, ప్రణయాలాపనలు, అంతరించి పోవుచున్నవి. ఇట్టికవులకు ఆంధ్ర సారస్వతమున నగ్రస్థానము కావలయునని పరిషత్సభలు చేసికొనుటయా? మహాకవులే దేశమందెదెని యెన్నడైనను తమకు తమకవితకు, అగ్రస్థానమిం దని సభలొనర్చుకొనియుండిరా? ఒకరిచ్చిన యగ్రస్థానమెంత కాలము నిలువగలదు? అందును యీభావకవులు తమకు తామేర్పాటు చేసుకొనిన యగ్రాసనములు తమ వెనువెంట నైకొని పోవలసినదే కాని—శిష్యుల గంటగట్టుకొని—అచ్చు వేయవలెను. సభలో తీర్మానములొనర్చు కొనుట హాస్యాస్పదము కాదా?

అనుక్షణమును పుట్టగొడుగులవలె మాస, పక్ష, వార, పత్రికలు మనదేశములో ప్రభవిల్లుచున్నవి. ఏ యుద్యోగమును లభించని యువకులు పత్రికానిర్వాహకులై జాతిని, సంఘమును, భాషను, సారస్వతమును, ఉద్ధరింతుమని ప్రగల్భము లాడుచు పత్రికను స్థాపించి, బంధుబాంధవులను, అవినీతికరములగు కథలను, ఆదర్శ రహితములగు కుష్కహాసమును, ప్రకటించి, దేశభాషను, పత్రికా సాహిత్యమును మంట గల్పి పాత్రికేయత్వమును నాశ మొనరింపుచుండుట శోచనీయము. నవ్యత నవ్యణములగు ప్రణయగాథలు, శ్రీమహాలాపములు, కుష్కభావ కవితాలాపములు, ఆధునికాంధ్రసాహిత్య సర్వస్వకములని భావింపుచో కాలకర్మలనుకొని తృప్తి జెందవలసినదే! యీనిరుప యుక్తములగు ప్రయత్నములవలన నిరుద్యోగుల యుదరపోషణ జరుగు చున్నదేమోగాని భావముపోషణము జరుగుటలేదు. అందు ప్రకటితములగుచున్న కథలు అవినీతిదాయకములై, ఆదర్శరహితములై, ప్రణయ విలాపములతో నిండియున్నవి. ఆధునికవిద్యార్థుల ప్రణయజీవితములు, నవనాగరికనారీమణుల ప్రణయకథలు, నగర జీవితప్రదర్శనములు, విధవావివాహములు, కన్యాపహరణములు, రహస్య వ్యభిచారములు, ఇత్యాదులా దేశమును, సంఘమును, సారస్వతమును ఉద్ధరించునవి? ఇంతకన్న నుత్తమాదర్శముల ప్రదర్శింప జాలనంత శోభాదరిద్రాణమై పోయెనో ఆంధ్ర ప్రతిభ?

చదువరులు అట్టి యవినీతిని నారంభించుచున్నారుగాన ప్రచురింపుచున్నామని పత్రికాధిపతులప్పుడు పలుకుచున్నారు. చదువరులు కోరినదానినే వ్రాయు చేయుదుమనుట యేలాటి యాదర్శమో తెలియదు. రోగగ్రస్తుడు మిఠాయి కావలె ననిగాని, విషము కావలెననిగాని కోరిన వైద్యుడీయవలసినదేనా?

గద్య సాహిత్య మిట్లుండగా భావకవిత్వమును చేయుచో ప్రణయ గీతము లాలపించు కవితాకుటీరములు, విహారములు, శ్రీగీతులు, కవిరాజులు ఆత్మనివేదనములు, ప్రేమాంజలులు, కొదువయేమున్నది? ఆంధ్ర సరస్వతి పీఠమున క్షణముకొక నూతనాలంకార మర్పించబడుచున్నది.! ఇందు స్వతంత్ర భావనాశక్తిగాని, భావ గాంభీర్యముగాని, సౌందర్యముగాని, ఉన్నతాదర్శముగాని, లేక, యెవడి యిష్టము వచ్చినట్లు వాడు ప్రణయ విలాపము చేయుచున్నాడు. సారస్వతమును పోషింపుచుండిన నెవని యేడ్చువాడు అచ్చు కొట్టింపుటనా? ప్రేయసీయని యేడ్చుటకంటె ఉత్తమ విరమగు వస్తువే వీరలకు గోచరింపలేదా?

ఈ భావకవుల యభావకవితా విలాపములకే యంధ్రులు దోసిలొగ్గి యంజలిఘటించి యగ్రాసనము లీయవలయునని సభలు జరుపుకొనుచున్నారు భావకవులు. అత్యంత రహితమగు మానవజీవితమున వర్ణనీయమగు విషయ మొక ప్రణయమనియే వీరి భావమైనచో యిటువంటి తుక్కు, చెత్త, మనకవసరము లేదు. యీ తుక్కు మ్యునిసిపల్ చెత్త డబ్బాలలో పడవేయదగినదే గాని, ఉత్తమ సాహిత్య వర్గమునకు తోడ్పడజాలదు.

జన సామాన్యము కావలయునని ఘోషింపుచుండుటచేతనే కాబోలును, జనానురంజకత బడయుటకు సాహిత్యోపాసకులని యించుక పేరొందిన వారల నైతమీపత్రికా సాహిత్య వర్గమున దమ నామముల ప్రచురింప నీయకొనుట కటస్థింపుచున్నది. చండోప తండములుగ వెలువడు యీ మాస పత్రికలలో తమ పేరుప్రతిష్టలకు బ్రోత్సాహకములిచ్చు రచయితలెన్న జాలినొద ముచున్నది.

(సశేషము.)

పశుప్రవృత్తి నిర్మూలనము

పంజాబు శాసనసభయందు పశుప్రవృత్తి నిర్మూలన చిత్తు చట్టమును ఇటీవలలో జరిగిన శాసనసభా సమావేశమున ప్రవేశపెట్టబడి యుండెను. దీనిపై ప్రజాభిప్రాయమును సేకరించిరి. దీనిని సెలక్టుకమిటీ విమర్శనకై పంపుటకు సభవారు గతనెల 22 తేది తీర్మానించిరి. కొలది మార్పులతో ప్రజలును దీనికి సమ్మతించిరి. పశుప్రవృత్తివలన చెడిపోవుచున్న స్త్రీలను, బాలికలను సంరక్షించుటకు అధికారులకు ఎక్కువ అధికార మొసంగవలెనని బిల్లు కోరుచున్నది. చట్టములోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి 3 సం॥ జైలు, జరిమానా విధింపబడును.

సన్నదులు: అసంపూర్ణ ఒడంబడికలు.

(వెన్నెలకంటి అప్పారావుగారు)

భూమిశిస్తు నిర్ణయమును గురించి వ్రాయబడినప్పుడు జమీందారులకు చెల్లింపబడుశిస్తు "రెంటు" కావలెనని స్పష్టముగ విశదీకరింపబడియున్నది. జమీందారుల చేయబడిన సన్నదులను ఒడంబడికలుగా తెల్లరు భావించుచున్నారు. వీనిని ఒడంబడికలుగా భావించినను వీని పూర్ణమైన ఒడంబడికలని చెప్పుటకు వలనుపడదు. ఏలయన, సన్నదులని చెప్పబడు ఒడంబడికలలో సన్నదులకు సంబంధించిన గ్రామముల వివరములు వర్ణింపబడియుండలేదు. రైతులు సాగుచేయుచుండిన గ్రామములకే సన్నదు లొసగబడినట్లు చెన్నరాజధాని యందలి జమీందారుల చరిత్రలవలన దెలియుచున్నది. అట్లుగాక, శేవనాదు ప్రదేశములు వీరి కొసగబడినట్లును, అట్టి అనాధీనపు భూములలో వీరు గ్రామములు కట్టించినట్లును, నిదర్శనములుండి యుండునేని 1908 వ సంవత్సరములో నిర్మింపబడిన శాసనమునకు జమీందారులు తమ సమ్మతి యొసగియుండరు. ఈ విషయములను, ఇట్టి యితర విషయములను సనదులందు లేకపోవుటవలన ఈ సనదులను అసంపూర్ణ ఒడంబడికలని చెప్పవలసివచ్చుచున్నది. అసంపూర్ణపు ఒడంబడికలవలన సంక్రమించు హక్కులు అపరిష్కృతములగుట వలననే 1908 వ సంవత్సరమున ఎస్టేట్సు ల్యాండు ఆక్టు పుట్టుటయు, తరువాత ఈ శాసనమును మార్చుటకు వివిధప్రయత్నములు జరుగుటయు తటస్థించుచున్నవి. ఇదియునుగాక సన్నదులలోని షరత్తులు అసంపూర్ణముగ నుండుటయను లోపమువలన జమీందారులకు మితిమీరిన లాభములు సంభవించి రైతులకు నష్టములు కలిగినవి. జమీందారులకు సన్నదు లీయబడిన క్రీ॥శ 1800 వ సంవత్సర ప్రాంతమున దేశపరిస్థితులు ఎట్లుండెనో విచారించుటవసరము. ఇప్పటి జనసంఖ్య కన్న అప్పటి జనసంఖ్య చాల తక్కువగనుండినను గ్రామములు ఏర్పడి అందలి జనులు పుష్కలజీవనము చేయుచుండిరి. జనసంఖ్య తక్కువయగుటచే అడవి ప్రదేశములు అధికమై అనాధీనపు భూములధికముగ నుండెను. అందువలన ఆకాలమున పశుధన మధికముగనుండెను. జమీందారులు సామాన్యజనులవలె తృష్ణారహిత సాధారణ జీవితములను గడుపుచుండిరి. కాని ఆకాలమున యుద్ధము లధికముగ జరుగుటచే ఈ యుద్ధపు కర్చులకు ధనము ఆహార సామగ్రిని వ్యవసాయకులొసంగ వలసిన వారైరి. ఇట్లు యుద్ధపు కర్చులకు ధనము ఆహార సామగ్రి రైతులే యొసంగవలసి యుండినను తమ యవసరములకు కావలసిన సామగ్రిని వారునిలుపుకొని మిగిలిన వస్తుసముదాయముచే వారు పరిపాలకులకు ఒసంగుచుండిరని చెప్పవచ్చును. ప్రస్తావన కాలమునకుముందు వ్యవసాయకులు పండించు పంటలో ఒక భాగము మాత్రమే పాలనావ్యయమునకు ఉపయోగింపబడుచుండెనని పూర్వగ్రంథములవలన దెలియుచున్నది. ఇట్టి పరిస్థితులలో సన్నదు లీయబడిన కాలమున మాగాణి భూములందు ఫలితములేని సంవత్సరములందు రెమిషనులు ఈయబడలేదనుటకు నిదర్శనములు ఎవరైనను చూపింపగలరా? సన్నదు లీయబడిన కాలమున కొన్ని సంస్థానముల వరుంబళ్లనుబట్టి పేష్కష్ నిర్ణయింపబడియుండెను. 1908 వ ప్రాంతమున మునగాల సంస్థానపు డోలు 46,000 రూప్యము లైనట్లును, అడోలు 1933 వ సంవత్సరము నాటికి రు. 1,30,000 లకు పెరిగినట్లును, ఈ సంస్థానము గవర్నమెంటుకు చెల్లించు పేష్కష్ మొత్తము రు 4,008 లు మాత్రమే అయినట్లును శ్రీయుత రంగనాయకులుగారి ఆస్థిక విచారణ రిపోర్టువలన దెలియుచున్నది. దీనినిబట్టి మునగాల సంస్థానపు పేష్కష్ నిర్ణయ కాలమున మునగాల సంస్థానపు రైతులు రు 8,016 రూప్యములకన్న నధికశిస్తు అనగా రెట్టింపు చెల్లించి యుండరని నిర్ధారణ చేయవచ్చును. ఇట్లే ప్రతి సంస్థానముయొక్క డోలు రెండురెట్లు, నాలురెట్లు, రెండువందలరెట్లు పెరిగినదని చెప్పవలెను. ఈ విధముగ జమీందారులు గ్రామ డోళ్లను పెంచియు మాగాణి భూములు పండని సంవత్సరములందు శిస్తులు మినహాయించుటకు వెనుకాడుచున్నారు. 1908 వ సంవత్సరానంతరము ఇప్పటివరకు ఎందోతప్ప పండని మాగాణి భూములకు సాధారణముగా జమీందారులు శిస్తులు మినహాయింపు చేయుచునే యున్నారు. సన్నదు లీయబడిన కాలమున మాగాణి భూములకు జమీందారులు శిస్తులుమినహాయించుచుండిరనుటకు ఈయొక్క నిదర్శనమే చాలును. అందువలన జమీందారీలలోని రైతులకు రెమిషనులు ఇయ్యబడు చుండెననియే ఖండితముగా చెప్పవచ్చును. అదియునుగాక సన్నదులకు జమీందారీ రైతులు పార్టీలు కానందున ఈ సన్నదులలోని షరత్తులు వీరిని బాధింపనేరవు. సన్నదులలో చెప్పబడని హక్కులు స్థిరపరుపబడుటకే ఎస్టేట్సు ల్యాండుఆక్టు శాసింపబడుటచే సన్నదులు నిరుపయోగపు శాసితములని ఏర్పడుచున్నవి. ఎస్టేట్లు డోళ్లు ఎన్నిరెట్లు పెరిగినను సన్నదుల కాలమున నిర్ణయింపబడిన పేష్కస్తులు మాత్రము మార్పుచెందక అట్లే నిలిచియున్నవి. ఇది ఎట్లు మార్పుచెంద దగియున్నదో ముందు వ్యాసమున వివరింతుము.

మద్రాసు ఎస్టేట్సు ల్యాండు ఆక్టు.

(1934 సం॥ సవరణ ఆక్టు, ఇనాములబిల్లుచేర్చి)

తెలుగున అన్ని సెక్షనులున్నూ వివరణముల తోటిన్ని యీ ఆక్టుక్రింద దాఖలు చేయబడు, దావాలు, అప్పీల్సు, పిటీషనులు దాఖలుచేయవలసిన కోర్టు, నిరుపమితకాలము, కాలదోషములు వగైరా వివరములు తెలుపు షెడ్యూల్సుతోటిన్ని, అచ్చుకాబడి సిద్ధముగా నున్నది.

పోస్టుకర్చులు సహా రు 1—8—0.

యీక్రింది అడ్రసుకు మనిఆర్డరు పంపినచో పంపబడును.

మేనేజరు,

తెలుగు లా జర్నలు ఆఫీసు, నెల్లూరు.

విలేకరుల అభిప్రాయములకు పత్రికాధిపతులు బాధ్యతవారులు కారు.

జనాభా రైతు

శుక్రవారము.

1-3-1935

శాసనసభాధ్యక్షునిచర్య

మానవునియొక్క నిజతత్వమును బైలుపెట్టుటకుభగవంతుడు ఒక్కొక్కప్పుడు తరుణమును కల్పించుచుండును. మొన్నటి శాసనసభా సందర్భమున అధ్యక్షులవారిగు రామచంద్రారెడ్డిగారి మనోతత్వము బైలుపడినది. సేలం, తిరుచునాపల్లి జిల్లాలలో సెటిల్‌మెంటును ప్రవేశపెట్టుచు ప్రభుత్వమువారు గావించిన ఉత్తర్వునుగూర్చి చర్చించుటకు సభాకార్యక్రమము అపుదలచేయవలసినదిగా శ్రీ. కె. ఎ. నాచయప్ప గౌండరుగారు తెచ్చిన అడ్జర్నమెంటు ప్రతిపాదన గత 22 తేది చర్చకురాబడినది. ఈతీర్మానముపై ఇరుపక్షముల వారును మాట్లాడిన పెనుక అధ్యక్షులవారు తీర్మానమును ఓటుకుపెట్టిరి. 40 మంది అనుకూలముగను, 40 మంది ప్రతికూలముగను సమ్మతులనొసంగిరి. అధ్యక్షులవారి అభిప్రాయమును వెలిబుచ్చవలసిన అవసరము ఏర్పడినది. అధ్యక్షులవారు తనసమ్మతిని తనఇష్టకారముగా నొసంగవచ్చును. ఇందుకు ప్రభుత్వ నిర్బంధములేదు. ఇట్టి సందిగ్ధతరుణములు వచ్చినప్పుడు పెనుకటిధీరోదాత్త నాయకులు సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు అసెంబ్లీలో తానుప్రజాపక్షమునకే ఓటు చేసెను. యునైటెడ్ ప్రావిన్సులలో పెక్కమంత్రులమీద విశ్వాస రాహిత్య తీర్మానము తేబడినపుడు రెండుపక్షములకు సమానబలములు ఏర్పడగా అధ్యక్షులవారు తనఓటును మంత్రులకు వ్యతిరేకముగనే యొసంగెను. కావున అధ్యక్షులు ఇట్టి తరుణమున దానుప్రభుత్వపక్షమున ఓటుచేయవలసిన నిర్బంధములేదని తెలియుచుసేయున్నది. అట్లే లియాలో తప్ప మరెచ్చటను అధ్యక్షునకే బాధ్యతలేదు. మనమదాసు రాష్ట్రమునకు మాత్రమే ఈగతి బట్టినది. అధ్యక్షస్థానము వహించిన రెడ్డిగారు నెల్లూరుజిల్లా రైతుకోటిచేతనెన్నుకొనబడిననికరమైన రైతుబిడ్డ. తానుఅధ్యక్షుడైన వెంటనే పార్టీ భేదములు లేక నిష్పాక్షికముగ మెలగవలసి బాధ్యతయున్నది. కావున ఇట్టితరుణములందు తన మనోభావములబట్టి మెలంగవచ్చును. పార్టీ నిర్బంధములేదు. ఈ అడ్జర్నమెంటు ప్రతిపాదనకు అనుకూలముగా ఓటుచేసినవారిలో జస్టీసు సభ్యులును కలరు. కావుస రెడ్డిగారిని పరీక్షించుటకు ఈతరుణము అరుదెంచినది. వచ్చిన తీర్మానము 43½ లక్షలమందిప్రజలకు, ముఖ్యరయితులకు సంబంధించినది. ఇట్టి తరుణమున ప్రతిపాదనమునకు వ్యతిరేకముగా ప్రభుత్వపక్షమున ఓటు చేసి తీర్మానమును ఓడగొట్టిన అధ్యక్షులవారి చర్యను మేముగర్హించుచున్నాము. పరిస్థితులను యథాస్థితిలో నుంచుటకు తాను వ్యతిరేకముగా ఓటు చేయుచున్నానని అధ్యక్షులవారు శెలవిచ్చిరి. ఈ బాధ్యత అధ్యక్షులవారు వదించి తెచ్చుకొన్నది. ఇట్టి తరుణమున ప్రతిపాదనమునకు వ్యతిరేకముగా ఓటు చేసిన అధ్యక్షులవారి చర్యను మేము గర్హించుచున్నాము. ఇట్టి విషయములలో అధ్యక్షులవారు ఓటుచేయుట ధర్మమా? అధ్యక్షులవారు ఓటుచేయుట ధర్మమైనచో ఇట్టి తరుణమున ప్రతిపాదనమునకు అనుకూలముగా ఓటుచేసినవారిలో జస్టీసు సభ్యులును కలరు. కావున రెడ్డిగారిని పరీక్షించుటకు ఈతరుణము అరుదెంచినది. నచ్చిన తీర్మానము 43½ లక్షలమందిప్రజలకు, ముఖ్యరయితులకు సంబంధించినది. ఇట్టి తరుణమున ప్రతిపాదనమునకు వ్యతిరేకముగా ప్రభుత్వపక్షమున ఓటు చేసి తీర్మానమును ఓడగొట్టిన అధ్యక్షులవారి చర్యను మేముగర్హించుచున్నాము. పరిస్థితులను యథాస్థితిలో నుంచుటకు తాను వ్యతిరేకముగా ఓటు చేయుచున్నానని అధ్యక్షులవారు శెలవిచ్చిరి. ఈ బాధ్యత అధ్యక్షులవారు వదించి తెచ్చుకొన్నది.

నెల్లూరు పంచాయితీ కోర్టు

ఈ కోర్టువారు 27 తేది సమావేశకేవలం ఉదయం 7½కు రావాలె. సమయానికెవ్వరు రాలేదు. కేమ్సుగారు మాత్రం 7¾కు వచ్చారట. కోరం లేదని మినిట్ బుక్కులోవ్రాసి కేసులు మార్చి 11 కు వాయిదాలువేసి వెళ్లాడట. పార్టీలు వెళ్లారు. తర్వాత సభ్యులు చీమకుర్తి సుబ్బయ్య శ్రేష్ఠి-కాడు-గుప్త, సత్తార్ ఖాన్ సాహెబ్, కటకం రాధాకృష్ణయ్య గారలు వచ్చి తిరుగా కార్యక్రమం తోడారట. ఈ దినం వాయిదాలు 100 కేసులున్నాయి. ఈ ముగ్గురు సభ్యులు 27 కేసులు తీర్మానించారు. ఇందులో చాలా యక్స్ పార్టీ డిక్రీలు. తర్వాత అధ్యక్షులవారు 10-40 కి కోర్టుకువచ్చి తక్కిన కేసులువాయిదాలవేసి వెళ్లాడట. దీనికి తప్పెవరిది మొదటెవరిదో తెలియదు. మొదటనే ఒక సభ్యుడు నెటివ్ క్రిస్టియన్ పంచాయితీ ప్రకారం 15 నిమిషాలు లేటుగా వచ్చి కొంచెంసేపు చూచి ఎవ్వరు రాకపోవటం మూలాన కోరంలేదని వ్రాసి కేసులన్నీ వాయిదాలు వేయటం. తర్వాత సభ్యులు అంగడి కొచ్చేవరకు ముగ్గురు మెంబర్లువచ్చి మినిట్ బుక్కులోని వ్రాతకు భిన్నంగా కథ నడపడం వాయిదాలువేసిన తర్వాత పార్టీలు యింట్లకు పోగా యక్స్ పార్టీ డిక్రీలు చెయడం, కాపు కోటి జేరకు రెడ్డిగారువచ్చి సభ్యులు విచారించినవి పోను తక్కినవి వాయిదాలు వేయటం ఎంత బాగుందో పాఠకులే ఆసహ్యించుకోవాలె! మొదటొకరు వాయిదాలు వేయడం, తిరుగా సభ్యులు తోడడం, ఈ గల్పినని రెడ్డిగారువచ్చి రెడ్డొచ్చె మొదలెత్తు కొమ్మన్నట్లు మొదట జేసిన వాయిదాలను తిరుగా వేయడం, బహు హాస్యాస్పదంగాఉంది మనపూరి పంచాయితీ కోర్టు వ్యవహారం. —పాఠకుడు.

సయాంబియ్యం.

నెల్లూరు బజారులో సయాంబియ్యం 10 శేర్లు ధర కలిగియున్నది. శౌకారి బియ్యంకంటె సయాం బియ్యపు అన్నం బాగున్నదంటున్నారు.

ఊళ్లపాళెంలో ఉప్పు చేయుట

నెల్లూరుజిల్లా ఊళ్లపాళెములో ప్రజలు ఉప్పు తయారు చేసుకొనుచున్నారు. ఈమధ్య కందుకూరు రెవెన్యూవారు మాత్రం ఉప్పు చేసుకొనకూడదని దండోరా వేసినారు. ఈ ప్రదేశము, ప్రభుత్వమువారి నిషేధ పట్టీలోలేదు. ప్రభుత్వమువారు ఈ విషయమును గమనించి పేదవారి సదుపాయమును తొలగింపకుందురని వేడుచున్నాము. —ఊళ్లపాళెపు రైతు.

డాక్టర్
యం. కె. కోరాగారి
దంత చికిత్సాలయము,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నమలుడు! జీర్ణశక్తిని పెంపొందించుకొనుడు! ఆరోగ్యమును పొందుము! చెడిన, పూడిన దంతములను పూర్తిగాగాని, విడివిడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుము. యువకులుకండు!

సౌందర్యమే సౌఖ్యము.

దంతములసెట్టు గ్యారంటీ ఉపయోగము.

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మానలహాయైని చికిత్స పొందుము. ఛార్జీలు సులభము. అందరకు అందుబాటుగా నుండును.

జిల్లా బోర్డు

కోట పోలూరురోడ్డు

బి. వెంకటనారాయణ రెడ్డిగారు కోటపోలూరు రోడ్డునుగురించి పంపిన ప్రశ్నలకు 19-2-35 తేది జరిగిన జిల్లాబోర్డు మీటింగునందు ప్రెసిడెంటుగారు క్రిందిజవాబుల నొసంగిరి.

రోడ్డు వేయుటకై కావలసిన రైతు వారీ భూములను అలియనేట్ చేసి, వాటిమీద శిస్తు మాఫీ చేయనందునను, రోడ్డుకు కావలసిన జమీందారీ భూములు వెంకటగిరి సంస్థానము వారు వుచితముగా యివ్వనందునను సదరు రోడ్డు పని పూర్తికాక వున్నది.

1925 సం॥ నవంబరు నెలలో సదరు పని ప్రారంభింపబడినది. అప్పటినుండి జిల్లాబోర్డు దాదాపు 40 గ్రామ రస్తాలపని ప్రారంభించి చేయుచున్నారు. వాటిలో కొన్నిపనులు పూర్తి అయినవి. కొన్ని గవర్నమెంటుయిచ్చు గ్రాంటు ననుసరించి పూర్తియగుచున్నవి.

సదరు పనికిగాను యిమ్మ గ్రాంటుమీద కోటపోలూరు రోడ్డుపని ఆధారపడియున్నది. కావలసిన భూములు యిటీవల అక్వైయరు కాబడినందున ఆపని మరల ప్రారంభించబడును.

శ్రీహరికోట స్టీంబోటు.

శ్రీహరికోటకు స్టీంబోటును యేర్పాటుచేయ యత్నించిన జిల్లాబోర్డు తీర్మానముమీద అధ్యక్షులవారు తీసుకొనిన చర్యయేమి యను ప్రశ్నకు ఆబోటు కొనుగోలు చేయుటకై బరన్ అండ్ కంపెనీవారి ధరలు అడుగబడినవనియు, వారు యిచ్చిన ధరలు జాస్తిగా వున్నందున యింజనీయరువారు యితర కంపెనీల ధరలు అడుగబోవు చున్నారనియు జవాబియ్యబడెను.

—స్వకీయ విలేకరి.

సరస్వతీ అమెచ్యూర్స్

వీరు కళోపాసనకు పాటుబడడం అభినందనార్హమే! 26 తేది మేకప్‌లో రాజా రామమోహనరాయలు, రవీంద్రనాథ ఠాకూర్, కృష్ణదేవరాయల పాత్రానుకరణాలు వీరికళాప్రోత్సాహానికి తార్కాణంగా ఉన్నాయి. రామమోహన రాయల పాత్రధారి పత్రి సుబ్బరావు మీసం లోపంతో బహుమతినందుకోలేకపోయినా ముందు ముందు ప్రసిద్ధతరగతికి రాతగినవాడే! లక్ష్మీరెడ్డిగారి ఠాగూర్ కొన్ని లోపాలున్నా మేకప్‌లో తలిమపడ్డాడుపాపం! వెంకటరెడ్డిగారు చిత్రములోని కృష్ణదేవరాయలు మాదిరి పోగడ్త కేగాక బహుమానానికిగూడ అర్హమే! కృష్ణదేవరాయల పూర్ణాకారము దొరకనిలోపము రెడ్డిగారి చివర సందర్శనంలో కనుపడింది.

ద్రౌపది పాత్రధి నయాన్ని నటించిన వీరయానాది బాలికను ప్రోత్సాహించడం భావ్యం! యానాది బాలికతో పోటీచేయడం లోప భూయిష్టంగా భావించి పోటీ మానుకున్న ఉత్తమ తరగతి బాలికల మాదకేనితనాన్ని ప్రేక్షకులే గ్రహించారు. ఈ యానాది బాలిక సంగతి మా రాఘవయ్యగారి డైరీకెక్కలే విదేశమైనా మన యెడ ఆదరంచూపే ఉడ్ హౌస్ దొరసానిగారి పొగడ్తకు పాత్రమౌతుంది.

అమెచ్యూర్సువారి కార్యకలాపంలో ప్రధాన సూత్రధారి చంద్రశేఖరం కృషికి అభినందనం.

ఇదేం ఖర్మ

గిడ్డంగివీధిలో దత్తంశెట్టి లక్షమ్మ తాలూకు హైస్ రిపేరుకు రు 17-8-0 లు కట్టింది. రిపేరు అయి కనెక్షన్ పెట్టినారు. రిపేరు చేసినవారికి యింటి ఓనరుకు కొంత పేచీవచ్చి తిరుగా డిస్కనెక్టిన్యా చేశాడట, పాపం! ఆమె యోగలేక సరుదుబాటు చేసుకొన్న తర్వాత తిరుగా నీళ్ల దర్శనమైంది.

ఉదయగిరి తాలూకాలో రైతు సభలు.

ఈతాలూకాలో రైతుప్రబోధము చేయుటకు శ్రీ పెండెం వెంకటాద్రినాయుడుగారు ప్రచారము చేయుచున్నారు. రైతుసభలు జరుగుటకు ప్రోత్సాహించుచున్నారు. వింజమూరు ఫిర్కా రైతుమహాసభకు ఆహ్వానసంఘము యేర్పడినది. ఆ॥ సం॥ అధ్యక్షులు శ్రీ వలినేని సుబ్బరాయుడుగారు. గుండెమడకల ప్రాంత రైతుసభకు గూడ ఆహ్వానసంఘ మేర్పడినది. ఆ॥ సం॥ అధ్యక్షులు వీరేశం పెద్దిరెడ్డిగారు, కార్యదర్శి చమల వెంకటరెడ్డిగారు. సభలు జరుగుతేదులు ముందు ప్రకటింపబడును. —ఒక విలేఖరి.

నేషనల్ యిండియన్ లైఫ్

1907 లో స్థాపించ

12, మిషన్ రోడ్డు,

కలకత్తా

సర్. ఆర్. ఎన్. ముఖర్జీ

మేనేజింగు ఏజం

మార్టిన్ అండు

1934 సం॥లో జరిగిన వ్యాపారము

కన్న 100 కి 50 వంతులు హెచ్చినది.

పలుకుబడిగల ఏజంట్లు మంచి

వివరములకు:—

మల్లవరపు రామారావు,

ఆర్గనైజింగు యిన్‌స్పెక్టరు,

అత్తినోట అగ్రహారం, నెల్లూరు.

కోవూరు రైతుల సభ

తే 4–3–35 ది
పగలు 1 గం॥కు
గండవరములో జరుగును.

అధ్యక్షులు
శ్రీ కాకు సుబ్బరామి
రెడ్డి గారు

రైతులెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

ఇట్లు,
బేబాలు సుబ్బరామిరెడ్డి
తుంగా శేషురెడ్డి
చక్కా కొండయ్య
వేమూరు లక్ష్మయ్య
భీమవరపు శేషయ్యనాయుడు
బొమ్మా శేషురెడ్డి
కార్యనిర్వాహకులు.

టవును జనసంఖ్య

నెల్లూరు టవునులో
జనాభా లెక్క ప్రకారం ప్రజలు

1881	...	27505
1911	...	33246
1931	...	45895

మొత్తం 50 సంలలో యీ టవునులో 18 వేలు పెరిగారు. ఇది కేవలము మరణిస్తుంటేనే ప్రజలు కన్న సంతానం కాదండోయి! పల్లెటూళ్లు పాడుబెట్టి పట్నవాసాలు చేరిన దండే జాస్తి.

కాలేజివిద్యార్థిబృందపు

వార్షికోత్సవము.

ఫిబ్రవరి 27 వ తేదిని వార్షికోత్సవము పరికాశింపంతులవారి డిపాయింటు మెంటులో శ్రీ టి. వి. శివరామయ్యగారి అధ్యక్షతక్రింద జరిగినది. ప్రార్థన, అధ్యక్షులవారి ప్రారంభోపన్యాసము, సెక్రెటరిగారి రిపోర్టు చదువుట, కళత్రము సతిగారు "సౌందర్యముయొక్క ప్రయోజనము"ను గూర్చి ఉపన్యసించుట, బహుమతులు ఆసమయమున పంచిపెట్టించుట జరిగినది. గాంధిమహాత్ముని ఛాయాచిత్రమును కజన్నపతిగారు బహిరంగపరచిరి. మహాత్ముని గూర్చి దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు మధురవచనాస్వప్నంతో సభపరిసమాప్తం. బహుమతులలో జపాను వరుసన్నందుకు వైదేశికురాలగు అమ్మగారు స్వదేశీవిద్యార్థి కార్యనిర్వాహకుల గుణపాఠం నిమిత్తం రెండు వడ్డించిరి.

—ఒకవిలేకరి.

క్రిగ్ స్పోర్ట్సు

నెల్లూరుజిల్లా హైస్కూళ్ల విద్యార్థులందరికి 4, 5 రోజులుగా నెల్లూరులో స్పోర్ట్సు జరుపుతున్నారు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు వారం రోజులముందు ఈ స్పోర్ట్సు పెట్టడంవల్ల విద్యార్థుల చదువుకు భంగమని పైవారి మనస్సుకు రాలేదు కాబోలు? ఈలోపల కాలో చెయ్యో విరిగితే మరొక సంవత్సరం ప్రమోషనౌతుంది.

యల్లయపాళెం అరెస్టులు

చంద్రకళా డిపోకు సంబంధించి ఈమధ్య అరెస్టు చేసినవారిని జామీనుమీద వదలినట్లు తెలియుచున్నది.

క్రొత్తవడ్ల ధర.

నెల్లూరు, కోవూరు తాలూకాల మొలగొలుకులు (క్రొత్తవి) ధర పుట్టి 1 కి రు 62 ల వరకు హెచ్చినది.

నమ్మకమైన నగల వర్తకులు





స్వర్ణ రజత ఆభరణములకు
వివిధరకముల గృహోపకరణములకు

శేటు వర్ధాజి తారాచెందు
కంపెని,
చిన్నబజారు, నెల్లూరు.

పోలి రకములను చూచి మోసపోకుడు.
కెమికల్ డైమండ్సులనబడు





శ్రేష్టమైన రంగూను కమలను లను నేరుగా రప్పించి, ముత్తు ముగను చిల్లరగను సలీసైన ధరలకు విక్రయించబడును.

జమీన్ రైతు

నెల్లూరు సప్లిమెంటు

1 } శుక్రవారము - 1-3-35 { వెల కాణి

ఛేర్మెన్‌గారి అజాగ్రత్త

గతసంవత్సరం రు 785 లకు వేలంలో తీసుకోబడిన స్టోనుహౌస్ పేట బండ్లకొడ్డి యీసంవత్సరం సరియైన ప్రకటనలేక, కొందరికండ్లబెరచుకొని ఆదేపనిగా చూచే పాతకట్టాంట్రాక్టర్లకైనా తెలియక రు 520 లకు సతార్ ఖాన్ సాహెబ్ కు వేలం పేరుతో తెగదీయబడ్డదట. అదితెలసి రు 600 లకొకరు, రు 620 లకొకరు టెండర్లు పెట్టగా మరల వేలానికి వచ్చినది. గత సంవత్సరంగూడా ఖసాయికొడ్డివేలం విషయంలో యిదేరకంగా రాయబడి, ఇందుకోసం స్పెషల్ మీటింగు గూడ జరగవలసి వచ్చెను. యీలాటి విషయాల్లో ఛేర్మెన్‌గారు ఈ దాయీలాటి విషయాల్లో... సీసంచేయడం ఓట్లుతీసుకొనిపోయిన కౌన్సిలర్లకు చీమకుట్టినట్లుండక పోయినా పన్నుభారం మోయలేక వచ్చిపోయ్యే బీదప్రజలకు ఆకాశం విరిగి పడ్డట్టుగా నేఉంది. యీలాటి హెచ్చరికలు ఇకనైనా ఛేర్మెన్‌గారు గమనిస్తారని వాయూహ.

—పేద పౌరుడు.

బియ్యముదిగుమతి.

విదేశములనుండి దిగుమతియగు బియ్యమును నిషేధించవలసినదని స్టేటు కౌన్సిలువారు తీర్మానించిరి.

వైసు ఛేర్మెన్‌గారూ!

స్టోనుహౌసు పేట మిడిల్ స్కూలులో ఆక్టింగు టీచరుపని కాళీపడితే పర్మనెంటు అయి ఉండి మిడిల్ స్కూలులో అనేకమాట్లు ఆక్టింగు చేసిన ఎలిమెంటరిస్కూలు టీచర్లు ఎందరో యుండగా ఇదివరకెన్నడూ మిడిలిస్కూలులో ఆక్టింగు చేయని మీ మిత్రుడు మునిసిపల్ కౌన్సిలర్ సి. వి. నరసింహారావుగారి తమ్ముడు ప్రకాశరావు గారిని తాము నియమించారట. ఏం కారణము? మిత్రుడు మీ స్వంత వృత్తిపన్ను అప్పీలులో సహాయపడ్డందుకు ప్రత్యుపకారమా! తమకంత అభిమానముంటే తమ ఎస్టేటులోనే ఉద్యోగం నియమిస్తే బాగుండేది! అంత ఆస్తి ఉల్లను దానంకేసినట్లు పబ్లికు సంస్థల్లో వానిపై అధికారం చేసి? మీమంచికోసం చెప్పాము. కోపంతెచ్చుకోకు వాయనా!

—శేటు పేయరు.

మద్రాసు బై ఎలక్షను

మద్రాసులో డాక్టరుమల్లయ్య గారు చనిపోవుటచే శాసనసభకు ఏర్పడినఖాళీకి కాంగ్రెసు పార్లమెంటరి బోర్డువారు ఆచంట రుక్మిణమ్మగారిని నియమించిరి.

చిత్తూరు బై ఎలక్షను

చిత్తూరులో ఫిబ్రవరి 28 తేదికాసనసభ బై ఎలక్షనుకు నామినేషనులు దాఖలైనవి. కాంగ్రెసు అభ్యర్థి కట్టమంచి రామలింగారెడ్డిగారును, జస్టిసు అభ్యర్థి చినరామయ్యగారును నామినేషనులు దాఖలుచేసిరి. రఘునాథరెడ్డిగారు మానుకొనుటచే రామలింగారెడ్డిగారు పోటీలేకనే నెగ్గినయెడల మార్చి 9 తేది కౌన్సిలుకే రెడ్డిగారు వస్తురనియు, నామకార్థము ఎవరో ఒకరిని పోటీపెట్టిన యెడల రు 250/లు డిపాజిట్టుపోయినను ఇప్పుడు స్టేషనులో రెడ్డిగారిబాధ తప్పిపోవునియు జొప్పలికొర ఆలోచించి యుండవచ్చును. ఇందుచేత నెలనెలా 3 తేది ఎలక్షను జరుగునని తెలియుచున్నది. రెడ్డిగారు ఏమాత్రము పనిచేయ నవసరములేదనియే ఊహించ వలసియున్నది.

బిట్రగుంట ఫిర్కా రైతుల సభ.

వైసభ మార్చి 11 తేది 1 గంటకు రైతుబంధు బొమ్మా శేషురెడ్డిగారి అధ్యక్షతక్రింద జరుగును. రైతులెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

అహ్వాన సంఘాధ్యక్షుడు.

రాయలసీమ క్షామము

కొన్ను వర్కు-లు.

కేంద్రములలో 680 మంది, కొన్నువర్కు- చేయుచున్నారు. ధర్మవరం తాలూకా కసుముక్కల రోడ్డుపైన సుమారు 500 మంది, హగరమ్రుదం రోడ్డుపైన 170 మంది, మాల్యవంతముపద్ద సుమారు 150 మంది, మామిళ్లపల్లెవద్ద సుమారు 100 మంది, భానుకోటవద్ద సుమారు 150 మంది డి॥బో॥ తరపున పనిచేయుచున్నారు.

రిలీఫు పనులు.

తాడిపత్రి తాలూకాలలో 2300 కి పైగా పని చేయుచున్నారట. గుత్తి తాలూకా వాగసము ద్రుగవద్ద 2000 లకు పైగా పనిచేయుచున్నారట. బళ్లారి జిల్లాలో సిరిగేరి గ్రామమునందు 800 కి పైగానున్నా, కొక్కరచేడు గ్రామమునందు 1400 కుపైగాను, హేళిగొండియందు 800 కుపైగానున్నా పనిచేయుచున్నారట.

క్షామ కేంద్రసంఘము.

వీరికి చేరిన ద్రవ్యము రు 6681-2-0 లు. ఇందు కాంగ్రెసు అధ్యక్షుడు రు 4000 లు పంపెను. ఇందులో యిప్పటికి అయిన కర్చులు రు 865-3-0 మాత్రము.

భోజనశాలలు.

పెనుగొండ మార్గమున వెలిదచికల రిలీఫు వర్కు-వద్ద 200 మంది బాల, బాలికలు నిరుపేదలు పనిచేయ లేనివారు భుజించుచున్నారు. రాచపల్లివద్ద ఒక భోజనశాలయున్నది. బళ్లారి జిల్లాలో కుర్తుకోటలో భోజనశాల యొకటికద్దు.

రివాసను.

బళ్లారి జిల్లాలో ఇప్పటివరకు 528 గ్రామాలకు మాత్రము కొంత రివాసు యివ్వబడినది.

ధాన్యపు అంగళ్లు.

తురకలాపట్నం పెంటయలో, కొద్దం ఫిర్కాలో మావుటూరులో, కల్లుకుంటలో, ఇంకను చాలా ప్రదేశములలో అంగళ్లుపెట్టి విక్రయించుచున్నారు.

బిడ్డపాలు వగైరా సదుపాయములు.

బిడ్డపాలు, పిల్లలకు పీకాయ, నూనె చాలా చోట్లు యివ్వబడుచున్నది. ఆంధ్ర మహిళాసంఘ పక్షమున పాణిగ్రాహి కనకమ్మగారు వగైరాలు పంపు మొత్తములు బిడ్డపాలు వగైరాలకు మాత్రమే వినియోగపెట్టవలసినట్లు ప్రత్యేకించి పంపుచున్నారు.

ఉద్యోగులు.

అనంతపురం కలెక్టరువారు, ఘామిక కమిషనరు వగైరా ఉద్యోగులంతా చాలా శ్రద్ధతో పని చేస్తున్నారట.

విరాళములు.

కృష్ణ జిల్లాబోర్డు రు 2000 లు, అనంతపురం బోర్డువారు రు 400 లు, నెల్లూరు బోర్డువారు రు 200 లు, కాంక్షగా చేసిరి. నెల్లూరు మునిసిపాలిటీలో డబ్బులేదని వైస్ ఛేర్మన్ తిరస్కరించాడు. ఛేర్మన్‌గారు తిరుగా యిస్తానన్నాడట.

నరసాపూరు నాటకం

ఫిబ్రవరి 12 తేది స్థానం నరసింహారావు గారిచే నరసాపూరులో క్షామ నివారణ నిధికిగా ప్రదర్శింపబడిన తులాభారమునకు కర్చులు పోను రు 175 లు మిగిలినవట. రు 200 ల టిక్కెట్టికి 25 రూపాయలు నరసింహారావుగారు యిచ్చినట్లు వార్తానమచేసిరట. పాణిగ్రాహి కనకమ్మగారును, మనపాళి కమలమ్మగారును, త్రోణంరాజు లక్ష్మీ బాయమ్మగారును, ఈ నాటకమునకు కృషిచేసిరి. లక్ష్మీబాయమ్మగారికి సమయమునకు హైదరాబాద్

అసెంబ్లీ.

ప్రభుత్వ పరాజయము

21 తేదియందు కార్మికుల మూలిసో సంగు నియమనముల చట్టము పై చర్చజరిగి, చట్టమును సెలెక్టు కమిటి విచారణకు పంపవలెనని సవరణ ఆమోదింపబడెను.

సివిలు ప్రొసీజరు కోర్టు సవరణ బిల్లుకూడ సెలెక్టు కమిటీకి పంపబడినది.

22 తేదీన రైల్వేబోర్డు గ్రాంటుకు ప్రభుత్వ పక్షమున సర్ జోసెఫ్‌భోరుగారు ప్రతిపాదము గావించిరి.

ఒక్కరూపాయి చేయవలెనని ప్రభుత్వ ప్రతిపక్షనాయకుడగు భూలాభాయి దేశాయిగారు ప్రతిపాదించిరి. రైల్వేలు (1) రాజకీయము-సైనికము (2) తమయేలుబడిలో నున్న దేశమును హెచ్చించుట (3) ఆన్లదేశములలో తయారయిన వస్తువులనుకొని తద్వారా బ్రిటీషు పరిశ్రమలను మరియే యితర దేశము చేసియుండనట్లు అభివృద్ధి పరచుట, యను విధులను నేరవేర్చినవని చెప్పిరి రైల్వేపరిపాలనా విధానమును ఖండించిరి.

భారతదేశముల దర్శ్యము ఆంగ్ల దేశములో యంత్రములు మున్నగుసామగ్రి కొనుటకు ఉపయోగింప బడుచున్నదనియు, రైల్వేపరిపాలన

జ్వరము వచ్చుటచే అనుకొన్నంతపని చేయుటకు వీలుకాలేదట.

అనంతపురం నాటకం.

క్షామ నివారణకు 15-2-35 తేది నక్షత్రాయి ప్రదర్శించిరట. ఖర్చులుపోను రు 100 లు మిగిలినదట.

ఆంధ్రపత్రిక వసూళ్లు.

25 తేదికి ముందు చేరినది. రు. 3801-6-0

రాజమండ్రి సోదర సమితి

సభ్యులద్వారా 3 వ దఫా ,, 220-0-0

పశ్చిమ గోదావరి ... ... ,, 10-0-0

రాజమండ్రి క్షామ నివారణ సం॥

వారు పంపినది ... ... ,, 100-0-0

నెల్లూరు, మొహూరు కేబాల

సుబ్బరామిరెడ్డిగారు ... ,, 25-0-0

గుంటూరుజిల్లా ... ... ,, 5-2-0

బెజవాడ రాజేశ్వరమ్మగారి

ద్వారా బిడ్డపాలకు ... ,, 102-3-0

కూల్లు రు. 4263-11-0

ఎవరికి పంపవలె?

క్షామ నివారణకు డబ్బు పంపువారు

(1) ఆంధ్రపత్రిక మేనేజరు, 6, 7 తంబుచెట్టి వీధి మద్రాసుకుగాని,

(2) కె. ఎస్. రాఘవాచార్యులు వి. ఎ. బి. ఎల్. అనంతపురమునకుగాని పంపవచ్చును.

రు 4000 ల విరాళము.

రంగారావు రాయలసీమలోని కరువు పరిస్థితిని గురించి కాంగ్రెసు వర్కింగు కమిటీవారికి నివేదించియుండిరి. కమిటీ పక్షమున ప్రజలకొక విజ్ఞప్తి చేయబడియుండెను.

ఆంధ్ర దేశములోని కరవువలన బాధపడువారి సహాయార్థమై ఒక బాత రు 4000 ల చెక్కును అఖిల కాంగ్రెసు అధ్యక్షుడగు బాబు రాజేంద్ర ప్రసాదుగారి కంపెను.

"హిందూస్తాన్ టైమ్స్"

మును భారతీయుల హస్తగతము చేయరాదు గనుకను, భారతపరిశ్రమలను వృద్ధిచేసి అన్నివస్తువులకు భారతదేశము స్వయంపోషకముగానుండునట్లు భారతీయుల దర్శ్యమును వినియోగింపవేదు గనుకను గ్రాంటును నిరాకరింప వలెనని కోరిరి.

వోటుపుచ్చుకొనబడి 75-47 వోట్లచే దేశాయిగారి కోరి తీర్మానము అంగీకరింపబడెను.

రంగాగారు

అసెంబ్లీ చర్చలందు కోట్లకొలది లాభములు పొందు గనుల యజమానులకు చార్జీలు తక్కువ జేసి, లాభములు పొందని వ్యవసాయదార్లకు ఎక్కువ జేయుటకు అత్యంత శోచనీయమని వ్యవసాయస్థితిని సకాలములో బాగుపరుపని యెడల చాల ఆనర్థము వాటిల్లునని రంగాగారు ప్రభుత్వమువారిని హెచ్చరించిరి.

మద్రాసు రాజధానిలో సముద్ర తీరమున నివసించువారు గాంధి-ఇర్విన్ ఒడంబడిక ప్రకారము, ఉప్పు తయారుచేయు హక్కు లేమ కొనగవలెను అని పెట్టుకొన్న దరఖాస్తుల విషయమై గావించిన ప్రశ్నలకు ప్రభుత్వమువారి క్రిందివిధమున బదులుచెప్పిరి.

ఇండియా ప్రభుత్వమువారికి గాని, సివిల్ సెంట్రల్ బోర్డుకుగాని అట్టి దరఖాస్తు లెవ్వియు రాలేదు. మద్రాసు ప్రభుత్వము మూలకముగా మాత్రము దరఖాస్తులు రాలేదు. ఉప్పు ఆదాయపు కలెక్టరుమాత్రము కొన్ని దరఖాస్తులు తనకు చేరెనని మాకు వ్రాసెను. తిరునల్వేలి జిల్లాలో ఆరుగురు పెరి గ్రామవాసులు దరఖాస్తు పంపిరి. ఈ గ్రామమునకు ఉప్పు చేయు అధికారము రద్దుచేయబడి యుండలేదు. 1931 మార్చి 5 తేదిని ప్రభుత్వమువారు జారీచేసియున్న ఉత్తరువు ననుసరించి వారి కీఅధికారమిచ్చు విషయము నిర్ణయించ వలసినదని కోరితిమి. ఆ ప్రభుత్వపు ఉత్తరువులో తెలుపబడిన ఉప్పు తయారుచేసి, తయారుచేసినచోట అమ్ము హక్కులు, రాజధానిలో ఉప్పు దొరకు అన్ని గ్రామములకు కలదు.

ఉత్తరువులో విధింపబడిన షరతులను పాటింపక, మేరలుమీరి నడుచుటవలన ఈ క్రింది ప్రదేశములకు మాత్రము ఆ హక్కును తొలగించితిమి.

(1) నెల్లూరుజిల్లాలో గూడూరు, నూగూరు పేట తాలూకాలు.

(2) రామ్నాడ్ జిల్లాలో రామ్నాడ్ మత్తు కులత్తూరు తాలూకాలు.

(3) కడపజిల్లా.

(4) అనంతపూర్ జిల్లా.

(5) బళ్లారి, సెరిగుప్ప ఆల్లూరు, ఆదోని, రాయదుర్గ్ తాలూకాలు—బళ్లారిజిల్లా.

(6) కర్నూలు, కోయిల్‌గుంట్ల, కంభం, మార్కాపురం, పిశ్వేల్, నంద్యాల్, ధోన, పట్టికొండ, కొండికొండ తాలూకాలు కర్నూలు జిల్లాలో.

(7) తిరుపోరంపూడి, పట్టుకోట్టయి తాలూకాలు చెంగల్పట్టు జిల్లాలో.

8 చెంగల్పట్టుజిల్లాలో చెంగల్పట్టుతాలూకా.

ఇండియా ప్రభుత్వమువారి కెట్టి అభ్యంతరము చేరలేదు. కొన్ని జిల్లాలలో భూములు పడిపోవుటవలన వ్యవసాయదారులకు చాల నష్టము కలిగినది. ప్రభుత్వమువారికి తెలిసినది.

పైన తెలిపిన ప్రభుత్వపు ఉత్తరువునందు తెలుపబడిన సౌకర్యములకన్న ఎక్కువ సౌకర్యములు కల్పించబడవు.

ఈ వాక్యానికై దరఖాస్తు పెట్టుపద్ధతి మీరు సూచించిన పద్ధతియే.

చెన్నపురిశాసనసభ

ఫిబ్రవరి 20 తేదిన ఆయవ్యయ పట్టిక పరిషత్తు పెట్టబడి 20, 21, 22, 23, తేదీలందు విమర్శింపబడెను.

పి. వి. కృష్ణయ్య చౌదరిగారు విమర్శింపుచు చెన్నపురి ప్రభుత్వమువారిపురు 2 కోట్ల పైగా ఋణముపై 100 కి 6, 6½, చొప్పునవడ్డీ చెల్లించుచున్నారనియు, యిపుడెక్కడను 3½, 4కంటె హెచ్చువడ్డీలేదనియు, చిన్నరైతులపై పన్నుల భారము దుర్భరముగను పెద్ద భూస్వాములకు లేలికగనున్నదనియు, జమీందారుల ఆదాయము పైన, ప్రభుత్వమువారు పన్ను విధింపవలయు ననియు, పేష్కసును నిర్ణయించినపుడు మొత్తం ఆదాయములో 2/3 వంతులు ప్రభుత్వమువారికి, మూడవవంతు జమీందారునకు అను సిద్ధాంతము అవలంబింప బడెననియు, అసిద్ధాంతమునే అనుసరించి సంవత్సరాదాయములో రెండువంతులు ప్రభుత్వమువారు తీసుకొనవలెననియు తెలిపిరి.

సేలం తిరుచునాపల్లి జిల్లాలలో కొన్ని తాలూకాలయందు రీసెటిల్ మెంటును పరిషత్ పెట్టుచు ఫిబ్రవరి 1 తేది ప్రభుత్వమువారు కావించిన 250 సెంబవ ఉత్తర్వునుగూర్చి చర్చించుటకై సభా కార్యక్రమమును ఆపుచల చేయవలసినదని శ్రీ కె. నాచయప్ప గౌండరుగారు ఉపపాదించిన ప్రతిపాదన 23 తేది చర్చింపబడెను. ప్రతిపాదన ఓటుకు పెట్టబడి పోలు కాగా 40 మంది అనుకూలురు, 40 మంది ప్రతికూలురు తేలిరి. గౌ॥ అధ్యక్షులు ప్రతిపాదనకు ప్రతికూలముగ ఓటు చేయుటచే ప్రతిపాదన వీగిపోయెను.

దక్షిణ దేశమున కోట్లకొలది ద్రవ్యము ప్రాజెక్టులపై వెచ్చింపబడు చుండగా నుత్తర జిల్లాలయందు మాత్రము ప్రభుత్వమువారిట్టి యూపేక్ష వహించుట పాడికాదనియు, రెండవకారు పంట విషయములో సాగుచేయబడినంతవరకే భూములపై పన్ను వసూలు చేయవలెను కాని సాగు చేయబడని భూభాగములపై కూడ పన్ను విధించుట మాన్పు చేయవలెనిరి.

పి. రత్నవేలు చేవారుగారు స్థానిక పరిపాలనాశాఖ యెంతో అధ్వాన్నముగ నుండదగునో అంతగ నున్నదనిరి ఇతరులు అనేకులు విమర్శించిరి.

లోకలుబోర్డుల సవరణచట్టము.

లోకలు బోర్డుల సవరణచట్టము 20 తేది ప్రధానమంత్రి గారిచే ప్రవేశపెట్టబడి సెలక్టు కమిటీకి పంపబడి 26 తేది ఉపసంహరణవారి నివేదిక వచ్చుకు తీసుకొనవలెనని ప్రధానమంత్రి గారుపపాదించిరి.

జిల్లాలు 3 వర్గములు గావింపబడెను.

1 వ వర్గం (1) విశాఖపట్నం (2) చెంగల్పట్టు (3) మధుర (4) నీలగిరి (5) ఉత్తర ఆర్కాడు (6) బళ్లారి (7) దక్షిణ కెనరా (8) తిరుచునాపల్లి జిల్లాలు, 2-వ వర్గం (1) అనంతపురం (2) తిరునల్వేలి (3) దక్షిణార్కాడు (4) కడప (5) చిత్తూరు (6) కర్నూలు (7) పశ్చిమ గోదావరి జిల్లాలు 3-వ వర్గం (1) సేలం (2) తులభాగ (3) తూర్పు గోదావరి (4) రామనాధపురం (5) నంజాం (6) కోయంబుత్తూరు (7) నెల్లూరు (8) తూర్పు తంజావూరు (9) కృష్ణ జిల్లాలు.

కేరత్ బోసు విమర్శలు.

అంగ్లో ఉపాధ్యక్షులను అఖిలచంద్ర దత్తు గారు 1878-వ కొత్తచేమను ప్రకారం నిర్బంధము చందుంచబడిన కరత్ చంద్ర బోసుగారిని వెంటనే విడుదల చేయవలెనని ప్రైవేటుబిల్లు పరిషత్తులో ప్రతిపాదనను కావించిరి.

వెంకటగిరి ఎస్టేటు

పల్లెటూళ్ల ఘోష

పొదిలిగ్రామం.

కాటూరువారి పాళెము పశువులు మేయుటకు ఆవాసీన పల్లకుంట తోట్టను మాకొనిన సన్యాసయ్య గారికి పట్టాను యిచ్చినారని గ్రామ పశువుల నన్నిటి నిర్బంధిస్తున్నారు. అన్ని కంచెలు వీరికి యిజారాను యిచ్చిరి. పొదిలి కోడవలూరును ఇజారాగూడ వీరికేయిచ్చిరి. అందువల్ల మామూలుగ తెచ్చుకు మేకలు, కట్టె నిర్బంధిస్తున్నారు. నాయుడుగారి అనుకూలస్తులకు ఉచితం, ప్రతికూలస్తులకు ఆరికి 1 కి రు 1-0-0 వసూలు. వీరిబాధ పడలేకున్నాము. జిల్లాబోర్డు మెంబరుగా ఉంటేనే ఇన్నిబాధలు పెడుతున్నారు. ఎన్నికేమైనా కొన్నాలు మెంబరుగా పంపితే మాగతి ఏట్లున్నదో! దివానుగారు ఈ విషయాలు గమనిస్తారా? నాయుడుగారు ఓట్లు యివ్విస్తాడని ఎస్టేటువారు, పేష్కారువారు వీరికి సర్వస్వాతంత్ర్యాలు యిస్తున్నారు. వచ్చే ఎలెక్షన్లలో తెలుస్తుంది ఈ కథగూడ.

—బాధితులగు రైతులు.

కురిచేడు.

ఈఫిర్కా రివిన్యూ యిన్‌స్పెక్టరు ఇకసాల్ శిస్తు దాఖలుచేసినారు. వీరికి ఎస్టేటువారు పవర్ ఆఫ్ అటార్నియిచ్చి సర్వ అయిష్టు జరుపుతున్నారు. ఈవిషయం రైతులు గమనించవలె. దివాంజీగారికే ఈ రహస్యము తెలుసునో లేదో?

—ఒక రైతు.

పొదిలె తహసిల్‌దార్.

వీరింట్లో వేటపాలెంలో ఫిబ్రవరి 6 తేది పెండ్లి జరిగింది. శేష్‌దారు, పర్వయ్య, శ్రీరాములురెడ్డి గార్లు పోయినారు. పరియరు చదివింపులు సప్లయి జరిగాయి. రివిన్యూఇన్‌స్పెక్టర్లు 6 గురు, క్యాంపుక్లార్కు వగైరాలుగూడ హాజరు. కొల్లంపల్లి ఆకొంపెంటుగూడ యథోచిత మర్యాద. పొదిలి తాలూకా రైతులు యిబ్బందులలో నైయున్నారు. కాని తప్పించికారు. ఈ తహసీలుదారు విద్యావంతుడు, సమదర్శిని శెట్టిగారి బంధువు. కోర్టులోటు, దర్శి శిరస్తాదారుగా ఉండగా చాలా కరెక్టుగా ఉండినాడు. ఇంతటమైనా మేల్కొంటే బాగు.

—హితవాది.

మల్లాం తాలూకా.

ఈ తాలూకాలో సుమారు 30 గ్రామాలు సుక్తిపోయినవి. పండినవన్ని గ్రామాలు వీసం పంట గూడలేదు. ఈ తాలూకా నీటివసతులన్నీ చెడిపోయినవి. శిస్తు వసూళ్లకు ముందు మామూలుగా తహసీలుదారుగారు నీటి వసతులు రిపేరు చేయిస్తామని గ్రామాలంతో భోయకోలిపేటట్లు చెప్పుతున్నారు. రిపేరు కావలసిన చెర్వుల కాల్వల లిస్టులన్నీ తహసిలు దారుగారు ఆర్జంటు టపాలలో ఆఫీసుకట్టి పంపాడట. తూపిలి కాల్వ 30 వేల శాంక్షన్‌గూడ ఇప్పుడే నంటున్నారు. ఇదంతా మార్చి ఆఖరికేవసే టాం, టాం. ఈవాయిదా గడిచిపోతే ఎస్టిమేట్లన్ని సుఖనిద్రముఖ పేటికలో పూడిపోతాయి.

మల్లాంజమీన్ రైతులసభ 24 తేది జరిగేటట్లు ఏర్పాట్లు అన్ని జరిగాయి. పాదిస్తి రామా రాఘవరెడ్డి, దుప్పూరు బలరామిరెడ్డిగారలు శ్రద్ధతో పనిచేశారు. కలరావల్ల ఆ తేది సల్పిపోయింది. ఇచ్చిన ఓలిగ్రాములు చేరక ఆధ్యక్షులవారు నెల్లూరు వరకువచ్చి వెనుకకు పోయినారట. కలరా నెమ్మదించిన వెంటనే మళ్ళీలోనే త్వరగా మల్లాంలో సభ జరుగుతుంది.

సుక్తి గ్రామాలను కొన్నిటిని తహసిలుదారుగారు తనిఖీచేశారు. వెంటనే సుక్తి లెక్కలు దివానుగారు తెప్పించుకొని పరిష్కరిస్తే బాగుంటుంది. మాపేష్కారువారి నెత్తిరపెట్టితే 6 సంగనాక ఆ లెక్కలకు మోక్షంలేదు. మా పేష్కారుగారు, ఎలక్షను ఆఫీసరు. వీరికి రైతులంటేలేదు. చెప్పుకుంటే బదులులేదు. ఏట్లకు బొట్లకు ముడేసే వ్యాపారం.

గంగపాలెం తిరుమూరు భరణారెడ్డిగారి అన్నకుమారుడు రివిన్యూ యిన్‌స్పెక్టరుగా ఉండటువలనాలాగ గత శిస్తుల వసూలులో రయితులపెట్టిన బాధలు వర్ణనాతీతం. పెద్దవారు, సంపన్న గృహస్థులు, ప్రజలక్షేమం కోరాలసినవారు, యిలాంటి నీచపురుత్యాగానికి పూనుకొని రైతులకు బాధలు తెచ్చిపెట్టడం న్యాయంకాదని యీ తాలూకా ప్రజలంతా అనుకొంటున్నారు. భరణారెడ్డిగారు ఇంకనైనా కనికరంచూపరాదా?

—మల్లాం తాలూకా రైతు.

మేనకూరు.

యీ గ్రామం యీమధ్య పేష్కారుగారు వచ్చారు. ఎండిపోయినపైర్లు తనికి చేశారు. రయితులు 10 గ్రామాలవారు సభచేసి 1000 రైతులు దివానుగారిని చూడాలనుకొని యుండినారు. సభలు జరుపవద్దు అంతా నేను నున్నంగా గోరిగిస్తానని పెద్ద రైతులకు చెవులో ఊదారు. మీ రారెడ్డిగారి కంట్రాక్టు నిల్వ 6 వేలు యిప్పిస్తానన్నారు. అంతా నమ్మినారు. వెనుకటి వాగ్దానాలే చెల్లకుంటే యీ వాగ్దానాలు ఏనాటికో. వచ్చే ఎలెక్షన్లలో రైతుల గొంతులు నొక్కడానికి యీప్లాను. వెంటనే రైతులు సభలుచేసి హెచ్చుసుంఖ రైతులు దివానుగారిని దర్శించి శిస్తు రిమిషన్, కాల్వరిపేరు చేయించుకుంటె మెరుగు. పేష్కారుగారి మాటలు నమ్మితేలిన వారు యిప్పటికిలేరు. దిక్కులేని పేదరైతులైనా యీపనికి పూనుకోవాలె. పెద్ద రైతులకు పేష్కారుగారు చెవులో ఊదేరహస్యం పేదవారి గొంతులు మునిగేటి.

-ఆ రైతులు

తడ పల్లెపాళెం.

చెర్వు రిపేరుకు ఇచ్చుకొన్న అర్జీలకు జవాబేలేదు. అసెంబ్లీ ఎలెక్షన్‌లో రామయ్య చౌదరికి ఓట్లిస్తే చెర్వురిపేరు చేయిస్తామని సూరయ్యగారు చెప్పిరి. అట్లాగా ఓట్లు యిచ్చాము మాతిక్కు చూచినవాడే లేడు. యీ సంవత్సరం వర్షాలులేవు. చెర్వు రిపేరులేదు. అందువల్ల పైర్లు ఎండి పోయినాయి. లంచాలు దర్శించలేక సుక్తి రిపోర్టులు పెట్టుకోలేదు. పైరును పశువుల మేపినాము. తినడానికి తిండిలేదు. మేమంతా ఉప్పు అలములలో కూలికేసి బతుకుచున్నాము. యీ సంవత్సరం శిస్తుల ఆపించి, చెర్వు రిపేరు చేయింతురని వెంకటగిరి దివానును ప్రార్థిస్తున్నాము. యీ దఫా ఓట్లప్పుడు మా సూరయ్యగారు దర్శనమిస్తారు కాబోలు?

—గ్రామ రైతులు.

అండె గుండాల

రైతులస్థితి వర్ణించ వలనిగాకున్నది. ముద్దురెడ్డిగారు తహసీల్‌దార వుతారని రైతుల చాలా బాధపెడుతున్నారు. యీమధ్య యెస్టేటువారు రైతు పంచాయితి శేకరి నిలువుపైర్లు, సామెరలు జప్తీలు చేశారు. ఇందువల్ల అపారనష్టము. చెప్పరుంటే విశేషిక్కలేదు. నీటివసతులు రిపేరు చేయిస్తామని, నీటి ఆధారం కల్పిస్తామని చెప్పినారింకా ఈదినం మాసిపోతున్నారు. ముద్దురెడ్డిగారి దయతో యీస్థితికి వచ్చాం. కల్లెటోయి గొడ్లలో యిరుక్కొంటే నే అడవి నరికేదే. యీరెడ్డిగారికి న్యాయపు తీర్పుల, గోత్ర కృష్ణారెడ్డిగారి ధర్మ పుస్తాలలోని శ్లోకాలు వినిపిని మా తాలూకాల రైతులం యీస్థితి బట్టాము. వీరి వ్యాపారాన్ని భగవంతుడు మాన్పించుగాక.

—బాధితుడగు రైతు.

విజయలక్ష్మి జనరల్ అష్యూరెన్సు కంపెని లిమిటెడ్.

హెడ్డాఫీసు:—మద్రాసు.

ఛేర్మను

సామి వెంకటాచలం శెట్టిగారు, ఎం. ఎల్. ఎ.

మేనేజింగు ఏజంట్లు:

మెసర్సు పున్నయ్య, వెంచయ్య అండ్ కంపెని లిమిటెడ్.

ఆథరైజుడు మూలధనము	రు.	5, 00, 000
జారీచేయబడిన వాటాలు మొత్తం		1, 10, 000
చెల్లించిన మూలధనం		1, 05, 000

	1933 (7 నెలలకు మాత్రికే)	1934	మొత్తం.
ప్రపోజల్సుచేయబడినవి	10,20,000	16,10,000	26,30,000
జారీచేయబడినపాలసీలు	7,02,000	13,00,000	20,02,000

కరెన్సి కంట్రోలరువద్ద రు 52,000లను గవర్నమెంటు బాండులమూలమున, పాలసీదారుల సెక్యూరిటీకొరకై యుంచబడినది.

ప్రతిచోటను పలుకుబడిగల ఏజంట్లుకావలెను. మంచికమీషను యివ్వబడును.

వివరములకు:—

మేనేజరు

విజయలక్ష్మి జనరలు అష్యూరెన్సు కంపెని, లిమిటెడ్,

మద్రాసు.

పండిత డి. గోపాలాచార్యులువారి

జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతక్కి, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృత మొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, మానసశక్తి, ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్దసీసా రు 3‒4‒0.
చిన్నసీసా రు 1‒12‒0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు నెం 287, మద్రాసు

యిల్లాలు కావలెను.

మంచికులము, 28 సం॥ కు లోబడిన వయస్సు, చక్కదనము, సుగుణము కలిగిన యువతికావలెను. ఆమె హయ్యర్ గ్రేడ్ గాని, లోయర్ గ్రేడ్ గాని పరీక్షయి యుండవలెను. లేదా సుందరవతిగాయున్నచో విద్యలోపమున్నను పర్వాలేదు. ఆమె వరునితోటి రంగూనులో యుండుటకు యిష్టపడవలెను. సమ్మతిపడినవారు వెంటనే ఫోటో పంపవలెను. వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయవలెను.

జమీన్ రైతు

కార్యాలయము, నెల్లూరు.

ఇనాముల బిల్లుడింక గొట్టిందా?

"ఎక్కడిబిల్లు ఇంక మనకెక్కడి రక్షణ లీ యుగంబునన్‌"

ప్రథమంలో ఇనాముల సవరణ ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ చట్టంలో ప్రవేశపెట్టబడింది. సెలెక్టు కమిటీ మీటింగులో అల్లాడిగారు "గ్రామాలకు ఉద్యోగాల బహిష్కరిస్తే నోటీసాదరణ కేవలంకాద ఏకిరితే ఎట్లా"ని మొత్తుకుంటే అప్పుడు సరేనన్నారు. ఆనాడు గోవిందరాజాచారిగారు "జమీందార్ల స్వంత ప్రాపర్టీకి ఎస్టేట్సు ల్యాండు ఆక్టు పెట్టడం అక్రమం" అని అనేవారు. తర్వాత చట్టం శాసనసభలోకి వచ్చేటప్పటికి బొబ్బిలి భావాలు మారాయి. మద్రాసురాష్ట్ర 4 కోట్ల జనసంఖ్యలో జమీందారులు రెండువందలున్నారు. ఏనాడైనా వీరంత అల్పసంఖ్యాకులే కాబట్టి ఇనాందారులుగూడ తమలోకి లాగితే 5200 మంది తమ బలగమౌతుంది, తెంగాలలోనైనా కాస్త రైతులమూటిరి, మలబారులోని "కానందారు"ల మాదిరి మధ్యరకం భూస్వాముల సృష్టిస్తే ఎస్టేటు ల్యాండు ఆక్టువైన ఆధారపడే తమ స్థానువారు కొన్ని లక్షలు అవుతారని ఊహించి బొబ్బిలికోర ఇనాముల సవరణ నొక్కాడు. ఆ 80 లక్షపైబడ్డవారు ఇజారాదారులని వారి క్రిందినారికివారు సాగుకిస్తే జిరాయితీహక్కు సాగుబడిదారుకు సంక్రమిస్తదని వెంకటగిరి కుమార రాజాగారొక్క సవరణకు నోటీసిచ్చారు. కాని గగ్గోలు పడతామని కుమార రాజాగారు మాత్రం తన సవరణను వదులుకొన్నారు. బొబ్బిలి మాత్రం ఇనాముల సవరణ ఉండాలన్నారు. ప్రభుత్వం తమప్రక్క మొగ్గింది. సవరణ ప్యాసైంది. ఇనాముదారుల గోల మిన్నుముట్టిపోయింది. గవర్నరుకు రాయబారం పోయింది. గవర్నరుగారు బిల్లులో అర్థాను మినహాయించి తక్కినబిల్లుమీద చేవ్రాలుపెట్టి ఇనాందారులకు సరియగు అవకాశమిచ్చి తిరుగా శాసనసభకు పంపారు. గవర్నరుగారి ఇష్టప్రకారం బిల్లు సవరించి శాసనసభలో ప్యాసు చేయించి తిరుగా గవర్నరుకు పంపారు.

ఇంతలో స్టాని తనకాలంతీరి ఉద్యోగాన్ని వదలి వెళ్లాడు. ఇంతకాలమైనా బిల్లు పైకి రాలేదు. ఇప్పుడొచ్చిన ఎరస్కిన్ దొరవారు ఇనాందార్లపక్క మొగ్గుగా ఉన్నాడని వదంతి. ఆమాటకు తార్కాణంగా ఈ గవర్నరుగారు ఈ బిల్లును ఆరు నెల్ల కుండలో మురగబెట్టాడు. ఈనాటి పరిస్థితులు చూస్తే,

"ఎక్కడిబిల్లు ఇంక మనకెక్కడి రక్షణ లీ యుగంబునన్‌"

—ఇనాం రైతు.

సిద్దన కొండూరు

దేవదాసు గాంధీ హిందీ విద్యాలయము.
కేంద్ర స్థానము నెం 245 రు.

గత 10 తేది మా గ్రామములోని హిందీ పాఠశాలలో దక్షిణ భారత హిందీ సాహిత్య మంత్రి యాజ్ఞానుసారము పరీక్షా వ్యవస్థాపకులగు శ్రీ త్యాకవి వెంకట నరసింగరావుగారు పరీక్షా విధానమును చక్కగ నెరవేర్చిరి. తదుపరి గ్రామ పెద్ద లాహ్వానింపబడిరి. ఉపాధ్యాయులు విందొసంగిరి. ఉపాహారానంతరము గౌరవనీయులగు గొట్టిపాటి సుబ్బానాయుడుగారి అధ్యక్షతలో సభ ప్రారంభింపబడెను. ప్రారంభోపన్యాసము ఉపాధ్యాయులును, కృష్ణాజిల్లా వాస్తవ్యులగు శ్రీ రామచంద్ర చౌదరిగారివల్ల నొసంగబడెను. విద్యార్థియగు శ్రీయుత గొట్టిపాటి చిన సుబ్బానాయుడుగారు హిందీ భాషావశ్యకతను గురించి హిందీలో చక్కగ నుపన్యసించిరి. ఆవల గొట్టిపాటి సుబ్బయ్యనాయుడు హిందీ నభ్యసించువారందరు ఆంధ్రభాషయందు జ్ఞానము సంపాదించిన బాగుండునని నుడివిరి. తదుపరి బ్రహ్మశ్రీ పులిగండ్ల సుబ్రహ్మణ్య శర్మగారు ముందు హిందీ నభ్యసించుటకంటె మాతృభాషయందు జ్ఞానము సంపాదించుకొనుట ముఖ్యమని నుడివిరి. పిమ్మట సభాధ్యక్షుడు ధనవంతులును, ధార్మికులునగు గ్రామ పెద్దలందరు హిందీ విద్యాలయమునకు ప్రోత్సాహకర్తలయి అభివృద్ధిని సూచింప వలయునని నుడివిరి. అంతట సభ పరిసమాప్తి గావింపబడెను.

సువాణం రామయ్యశర్మ.

చుండి అధ్వాన్నపు పరిపాలన.

వెంటాప్రిల యిలాకా రాళ్లపాడు గ్రామములో చేరియుండు కంచెను ఇప్పటికి రెండు మాసముల క్రిందటనే కూనాంపేట రాళ్లపాడు గ్రామముల పశువులను కంచెలోకిరానిక వచ్చినవను నెపముపైచి పశువులను చీమలవెంట తోలించుకొనివెళ్లి రైతు లెంత ప్రాధేయపడినను మూడు దినములు పశువులకు నీళ్లు మేతలేకనే యుంచి, రైతులు రు 75లు ఇచ్చి వపి వ్మ టి ఎస్టేటు నౌకర్లు పశువులను వదలినారు. ఇంతకును దసరా పండుగ మామూలు ఇవ్వలేదనే నెపం చేతనే చీమలవెంట గ్రామ రైతగు కరణం వెంకయ్య చుండి రాజాగారి కరణాన్ని బెదరించినాదని నెపముపైచి కేసు పెట్టించెదనని బెదరించి రు 50లు వసూలు చేసుకొన్నది వాస్తవమేనా?

—చుండి రైతు.

మధుఫలా (రిజిష్టరు.)

బలవర్ధకౌషధము. | బలవర్ధకౌషధము.

దీనిని ¼ ఔన్సు మొదలు 1 ఔన్సు వరకు వెచ్చని ఆవుపాలతో బాలుర, వృద్ధులు, యౌవనులు స్త్రీలు మున్నగువారలు పుచ్చుకోదగిన మంచి బలవర్ధకౌషధము యిది యొకటే.

—: ఉపయోగము :—

అర్శ్యమ్లము (ఉడుకు) మందాగ్ని, అరోచకము, హైత్యవాంతి, దగ్గు, ఆయాసము, క్షయ, యింద్రియ నష్టము, మేహ, ప్రమేహ వ్యాధులను పోగొట్టి, నరములకును కండరములకును పటుత్వ మిచ్చునట్టి టానిక్!

దీనితో తామ్ర వంగశాలీసాది చూర్ణమునుగాని, వాజీకరణ సిందూరమును గాని చేర్చిపుచ్చుకొనిన సుఖరోగములను పారద్రోలి యింద్రియపుష్టి నిచ్చును.

"మధుఫలా" స్త్రీలు సేవించిన, ప్రదరరోగములు (కుసుమవ్యాధులు) అమినోరియా, మెనోరేజియా, డిస్మనోరియా, లుకోరియా, మున్నగు వ్యాధులను పోగొట్టును. స్త్రీలు "మధుఫలా" సేవించునప్పుడు దీనితోపాటు "బాలసూర్యోదయము"నుగాని "బుతు కూలవటి"నిగాని సేవింపవలయును.

12 ఔ. మందుగల సీసా 1 కి 1—8—0
24 ఔ. మందుగల సీసా 1 కి 2—12—0

కోరువారు:—
శ్రీరామాంజనేయ ఔషధశాల,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

చిత్తూరు బై ఎలెక్షన్

స్వకీయ విలేకరి. 16_2_35.

శ్రీయుతులు కట్టమంచి రామలింగారెడ్డిగారు కాళహస్తి ప్రాంత్యములలోనుండు గ్రామాదులలో తిరిగి నేటిదినం పుత్తూరికి వచ్చిరి. కొన్ని గ్రామాలలో వీరిని చూడగనే గ్రామస్థులు వీరిరాకకు కోపగించుకొనిరి. కారణ మేమనగా మీరు గ్రామమునకు రాకుండా మా విద్యుక్త ధర్మము నెరవేర్చినయెడల మాకు శ్రేయస్కరమే గాని మీరడిగి మేమిచ్చుట అంత సమంజసము కాదు. మరికొన్ని గ్రామస్థులు రైతు పరంగా పనిచేసినటువంటి కీ॥ శే॥ బి మునిస్వామినాయుడు గారికి జమీందారి తరఫున విశేషడబ్బు కర్చుపెట్టి పంగిరం నాయుడుగారికి పదభ్రష్టు మొనరించిన బొబ్బిలిరాజాగారు నిలబెట్టినవారికి మేము ఓట్లు నివ్వమనిరి.

శ్రీయుతులు రఘునాథరెడ్డిగారు జస్టిసు పక్షమని కరపత్రములు వేసి ఎవరు ఓటు యివ్వకని తాను ఒక రైతుఅనియు, జిల్లాబోర్డుఅధ్యక్షుడుగా 4 సంవత్సరములనుండి పనిచేయు చున్నారనియు తెలిపి ఓట్లనివ్వమని కోరిరి.

మాయూరికి ¼ మైలు దూరమునయుండు కెంపరపాళ్యం గ్రామం కాపురస్థుడగు వెంకటస్వామిరెడ్డికి 55 సంవత్సరములకు మించిన వాడనిన్ని, చూపుసరిగా తెలియదనిన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీవారు రాగానే వారిని వుద్యోగమునుండి తొలగించిరి. ఇతనికి ఎం. ఎల్. ఎ. ఎలెక్షను ముందుగా ఉద్యోగమిచ్చి ఓట్లను సంపాదించుమనుకు పరచిరి. ఇప్పట్లో యితనికే మరల డిప్టీకలెక్టర్ పదవినిచ్చిరి. తిరుమల తిరుపతి దేవస్థానంఉద్యోగస్థులు మణిగార్లు తప్ప తక్కినవారలు రామలింగారెడ్డిగారికే వోట్లనివ్వదమని బహిరంగముగ చెప్పిరి. 2,3 తేదీలు తీసికొనిరి. ప్రొద్దుటూరి కన్నప్పయల్ ఓట్లమాదిరి ఒక పలువుబడిగల కాంగ్రెసు అభిమానికి గొప్ప ఉద్యోగమునిచ్చెదమని త్రిప్పుకొనినట్లు తెలియుచున్నది. ఇతరకోర్టులకే వేరువిధముగా ఆశలు పెట్టుచున్నారు కాని వీరి ఆటలు సాగువట్లులేదు.

వెంకటగిరి టవున్

శ్రీరామ భక్తజన సమాజము.
ద్వితీయ అన్నదాన మహోత్సవము

మహాశయులారా, గత సంవత్సరమునకంటెను యీ సంవత్సరము ధర్మాత్ముల సహాయముచే 5000 అయిదు వేల పేదజనులకు అన్నదానము తే 15-1-35 ది జరిపిరి.

తే 16-1-35 ది శ్రీ ఆంజనేయులస్వామి వారి దేవాలయమునకు గత సంవత్సరము జరిపినట్లు యీ వత్సరమునూ వుత్సవము చేయుటకుగాను పై సమాజమువారు వెళ్లగా, జమీందారీ వారి వుత్తరువుగల చీటీ లేనిదే దేవాలయమునకు వచ్చుటకు వీలులేదు అని అర్చకులు సీతారామయ్య చెప్పినారు.

కారణము యెమైయుండునో. పాఠకులే వూహించెదరు గాక.

పా. సుబ్బరామయ్య.

దొంగ నాణెములు

వరహాపురమందు కప్పుతుల కొండలరావుగారి యింట్లో పోలీసువారు రూపాయీల నాణెములు చేసే బ్లాకులను పట్టుకొనిరి. కొండలరావు అరెస్టు చేయబడెను.

సనాతన ఆయుర్వేద ఫార్మసి, నాయుడుపేట.

(1) గనేరియా మిక్చర్:—5 దినములలో గ్యారంటీగా కుదుర్చును. వెల. 1—0—0
(2) జ్వరకేసరి:—అన్ని విధములైన జ్వరములను నమ్మకముగాపోగొట్టును ,, 1—12—6
(3) గృహసంజీవిని:—పైపూతకు, లోనికి పుచ్చుకొనుటకు పనికి వచ్చును. అనేకవ్యాధుల నివారించును. ,, 0—10—0
(4) నైట్ పిల్స్:—సుఖవిరోచనకారి. మలబద్ధకమును పోగొట్టును. ,, 0—2—6
(5) గోరోచన మాత్రలు:—బిడ్డలకువచ్చు అన్నిజబ్బులకు వాడ తగినసంజీవిని ప్యాకెటు ,, 0—2—6

పోస్టేజ ప్రత్యేకము:—వాడవలసిన విధానము మందుతో పంపబడును.
ఏజంట్లు కావలెను. మంచికమీషన్ యివ్వబడును.
ఆర్. ముద్దుకృష్ణయ్య, ఆయుర్వేద డాక్టరు,
నాయుడుపేట, నెల్లూరు జిల్లా.

గుండాల వెంకటసుబ్బారెడ్డి

బంగారు వెండినగల వ్యాపారి,

స్థాపితము (1918.)

చిన్నబజారు నెల్లూరు.



బంగారు వెండి నగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. కావలసిన ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల పీసు కలువములలో నగలు తయారుచేసి యివ్వబడును.

స్టౌబీడి



ఒకసారి బీడీని త్రాగినచో సువాసన గమనింపుడు.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ (లిమిటెడు)

మచిలీపట్టణము

1934 సంవత్సరములో జరిగిన వ్యాపారము రు 22,00,000

రెండవ వాల్యుయేషను బోనసు సాలుకు 1000-కి రు 15 లు.

మొదటివాల్యుయేషను బోనసు సాలుకు 1000-కి రు10లు మాత్రమే

నెల్లూరుజిల్లాకు ఆర్గనైజరుగా తన్నీరు కృష్ణమూర్తి గారిని నియమించినాము.

జిల్లా అంతటను మంచి కమీషనుపై పలుకుబడిగల సమర్థులైన ఏజంట్లు కావలెను.

వివరములకు వారికిగాని, హెడ్డాఫీసుకుగాని వ్రాసి తెలిసికొనవచ్చును. లేదా వారితో స్వయముగా కలిసికొని మాట్లాడవచ్చును.

తన్నీరు కృష్ణమూర్తి బి.ఏ. ఆర్గనైజర్, యమ్. మంగయ్య, బి.ఏ., బి.యల్., కార్యదర్శి.

1048 తిప్పరాజువారివీధి, నెల్లూరు.

డాక్టరు యం. రామయ్యగారి

క్షయధు సంజీవి.

క్షయ (రాచపుండు), తిమ్మిరులు (వెరికలు), నవ్వు (పెరాలిటిక్ పవర్ మెన్స) వ్యాధులు, వాస్తుపాదాది అంగములుగాని, ఉదర వ్యాధులు, మూత్రపిండాది, మర్మ స్థానాశ్రితమై, అనేక ఉపద్రవ పరిహారమైనను, పురాతనమైనను, నవీనమైనను 6 తోలాదులకే గుణమునిచ్చును. ప్రథమ తోలాదు సేవించిన దాది మలమూత్రబద్ధముల మాన్పి, మూత్రస్వేదము లధికపరచి ఆయాసము, వ్యాత్ దలన వేగము వ్యాధయ వేదనలు అత్యల్పముగ తొలగించి, అగ్నిదీపనము, తీక్ష్ణశక్తిని, విశ్రమ మెక్కువ చేసి, దోషసామ్యమును, మంచిరక్తమును వృద్ధిపరచి ఒకవారము రోజులకే, నంజు, తిమ్మిరులును, మద్రతమువలె తగ్గించును. 4 వారములలో పూర్ణారోగ్యమును చేకూర్చును.

జ్ఞా పి క. గాలివలను, పాలవలను, గోంగూరవలను వలె తాత్కాలికముగా తగ్గి మరల వచ్చునటువంటిదిగాదు.

క్రయము :— 1 వారపు ఔషధం రూ 3-4-0
4 వారముల ,, ,, 12-0-0

వలయువారు:... డాక్టరు యమ్. కృష్ణయ్య,
భారతి ఆయుర్వేద ఫార్మసీ,
వనాముపేట, నెల్లూరు.

కావమంచి ప్లేగు

కావమంచి గ్రామములో ప్లేగు ఇటీవల నిర్ధారితమైనది. ఎలుకలు చచ్చుచు పడుచున్నవి. ఆరోగ్యశాఖవారు ఎలుకల నాశనము చేయుచున్నారు.

కావమంచికి దక్షిణము మునిరతికి కూతల దూరమున పాతేటిపాడు గ్రామము నెల్లూరుజిల్లాకు సంబంధించినది. ఈ గ్రామములో ఈమధ్య ఒక ఎలుక పడినట్లును దానిని ఆరోగ్యశాఖవారు మూడకొమ్ముంకే గ్రామస్థులు కాల్చివేసినట్లు తెలిసినది. గ్రామస్థులను విచారించగా అపడిన ఎలుక తెల్లగ లేదనియు, నల్లగనే యున్నదనియు చెప్పుచున్నారు. ప్లేగు సోకిన ఎలుకలైన తెల్లగ నుండవలెనట. కాని ఆరోగ్య శాఖవారు మాత్రము జాగ్రత్తగనే యున్నారు.

—ఒక విలేకరి.

ఇనాము రైతుల రాయబారము.

ఇనాము రైతుల రాయబారము ఫిబ్రవరి 25 తేదిన శ్రీ కే. పి. రామన్ మీనన్ గారి నాయకత్వముక్రింద మదరాసు గవర్నరుగారిని దర్శించిరి. ఇనాములబిల్లు త్వరలో అమలులో రానియెడల ఇనాము రైతులకు భూమిని ఆక్రమించుకొను హక్కులు లేకపోవుననియు, 30 ఎకరముల కన్నను ఎక్కువభూమి లేనటువంటి ఇనాముదార్లకు యీబిల్లు వర్తింప జేయకూడదను సవరణ అంగీకరింపబడిన యెడల బిల్లు పూర్తిగా నిష్ప్రయోజనమగుననియు, కాన బిల్లును వెంటనే శాసనము చేయవలసినదనియు కోరిరి. రాయబారము వారు తెల్పిన విషయములను గవర్నరుగారాలోచించెదనని పలికిరి.

ఆంధ్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులగు టి. ప్రకాశం పంతులుగారిట్లు ప్రకటించిరి:—

జిల్లా కాంగ్రెసు సంఘములన్నియు నూతన విధానము ప్రకారము కాంగ్రెసు సభ్యులను చేర్చుట మార్చి 30 వ తేదీలోగా పూర్తి చేయవలెను. ఈ విషయమున కాంగ్రెసు అధ్యక్షుడు గావించిన ప్రకటన గమనించవలెను. కనీసపు సంఖ్య సభ్యులను చేర్చకున్నచో కాంగ్రెసు సంస్థ పునాదులే కూలిపోవును. సభ్యులను చేర్చుట గౌరవ ప్రచారకులవల్లనే జరుగవలెను. విధిలేనపుడు కొన్ని తావులందు మాత్రము ప్రచారకులకు ఖర్చులు యివ్వవచ్చును. భావికర్తవ్యమంతయు సకాలమున సభ్యులను చేర్చుటపై నాధారపడియుండును. ప్రజలు కాంగ్రెసు సంఘములకు తోడ్పడ ప్రార్థన.

బంగారు ఎగుమతి

ఫిబ్రవరి 23 తేదితో అంతమగు వారమున బొంబాయినుండి రు 1, 50, 29, 786 లు విలువగల బంగారము ఎగుమతి యైనది. ఇంగ్లాండు బంగారు ప్రమాణము విడనాడి నప్పటినుండి ఇంతవరకును రు 2, 21, 91, 70, 524 లు బంగారు ఎగుమతియైనది.

* * *

జవహరిలాలుగారి విడుదల.

రాజుగారి రజతోత్సవము సమయమున పండిత జవహరిలాలుగారిని విడిచిపెట్టెదరని అనుకొనుచున్నారు.

ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరలు అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, తంబుచెట్టివీధి, మదరాసు.

1933 అభివృద్ధి దశ.

నూతన వ్యాపారము రూ 17 లక్షలు.
చెల్లించిన క్లెయిములు ,, 2 లక్షలు.
సంవత్సరాదాయము ,, 2½ లక్షలు.

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కే. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

భారీ కమీషను వేతనముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఏ. గుప్త,
మేనేజింగు ఏజంటు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు. జమీన్ రైతు ప్రెస్, గాంధీనగర్, నెల్లూరు.